


T/TG/2024/0523/7229/1544

# ఆకాంక్ష

తెలుగు సంచలన దిన పత్రిక




పబ్లిష్ : తెలంగాణ | శనివారం 12 -07-2025 | సంపుటి : 01 సంచిక :212 | ఎడిటర్ : పెనుగొండ సతీష్ | పేజీలు : 08 | వెల : 05 రూ /-

published Frome : Hyderabadh, vijayavada, karimnagar, chitur, khammam, warangal, nalgonda, rajamandri, visakapatnam, mahabub nagar, prakasham,nijambad, rajana sirisilla



# ఇందిరమ్మ క్యాంటీన్లలో టిఫిన్స్

**తెలంగాణలో రేవంత్ సర్కార్ పేదల కోసం ఇందిరమ్మ క్యాంటీన్లను మళ్ళీ తెస్తోంది!**

- హైదరాబాద్‌లో కేవలం ఐదు రూపాయలకే టిఫిన్ అందించేందుకు ప్రణాళికలు సిద్ధం
- అన్నపూర్ణ క్యాంటీన్లను ఇందిరమ్మ క్యాంటీన్లుగా మార్చి, ఉదయం పూట టిఫిన్ కూడా పెట్టనున్నారు

మిగతాది 2 లో...

తెలంగాణలో రేవంత్ సర్కార్ పేదల కోసం ఇందిరమ్మ క్యాంటీన్లను మళ్ళీ తెస్తోంది! హైదరాబాద్‌లో కేవలం ఐదు రూపాయలకే టిఫిన్ అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. అన్నపూర్ణ క్యాంటీన్లను ఇందిరమ్మ క్యాంటీన్లుగా మార్చి, ఉదయం పూట టిఫిన్ కూడా పెట్టనున్నారు. మెనూలో ఇడ్లీ, ఉప్మా, పొంగల్, పూరీలతో పాటు మిల్లెట్ టిఫిన్లు కూడా ఉంటాయి. తక్కువ ధరకే రుచికరమైన ఆహారం అందించే ఈ పథకం పేదలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు మీకోసం

**తెలంగాణ, ఆకాంక్ష :**
తెలంగాణలోని రేవంత్ సర్కార్.. ఇందిరమ్మ క్యాంటీన్లను తెచ్చేందుకు రెడీ అవుతోన్న సంగతి తెలిసిందే. హైదరాబాద్ నగరం అంతటా ఇందిరమ్మ క్యాంటీన్లు తెరిచి.. వాటి ద్వారా పేద వారికి అతి తక్కువ ధరకే అనగా కేవలం 5 రూపాయలకు రుచికరమైన, నాణ్యమైన అల్పాహారం అందించేందుకు ప్రణాళికలు రెడీ చేస్తోంది. త్వరలోనే నగర వ్యాప్తంగా ఇందిరమ్మ క్యాంటీన్లను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ప్రస్తుతం నగరవ్యాప్తంగా మధ్యాహ్నం వేళ

# ఢిల్లీలో మరోసారి భూకంపం

**ఢిల్లీవాసులను మరోసారి భయపెట్టిన భూప్రకంపనలు**
**హర్యానాలోని ఝజ్జర్‌లోనే రెండు భూకంప కేంద్రాలు**
**ఉపరితలానికి 10 కిలోమీటర్ల లోతులో భూకంపం**
**దేశ రాజధానిలో భూకంపం**



**ఢిల్లీ , ఆకాంక్ష :**
దేశ రాజధాని ఢిల్లీలో వరుసగా రెండు రోజు భూమి కంపించింది. శుక్రవారం సాయంత్రం 3. 7 తీవ్రతతో ప్రకంపనలు వచ్చాయని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ తెలిపింది. గురువారం కూడా 4.4 తీవ్రతతో భూకంపం సంభవించింది. రెండుసార్లూ హర్యానాలోని ఝజ్జర్ ప్రాంతంలోనే భూకంప కేంద్రం ఉండటం గమనార్హం. ఢిల్లీ నగరంలో జనసాంద్రత, బలహీన కట్టడాల వల్ల ప్రమాదం పొంచి ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పూర్తి వివరాల

మిగతాది 2 లో...

## అది పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కాదు
# కవర్ పాయింట్ ప్రజెంటేషన్

- ప్రజా భవన్‌లో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చింది పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కాదు
- కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు 50 ఏళ్లుగా చేసిన మోసాలకు కవర్ పాయింట్ ప్రజెంటేషన్
- పీసీ ఘోష్ కమిషన్‌కు అదనపు సమాచారం అందించిన తర్వాత హరీశ్‌రావు మీడియాతో



**తెలంగాణ, ఆకాంక్ష :**
ద్రోహానికి మారుపేరు కాంగ్రెస్ పార్టీ. వందలాది మంది ద్రోహులను పొట్టన పెట్టుకున్నది కాంగ్రెస్. తెలంగాణను ఆంధ్రతో కలిపింది కాంగ్రెస్ పార్టీ. నీళ్లు వదిలిపెట్టి

మిగతాది 2 లో...

# మోదీని పొగడటం ఆపండి

**సీఎం అభ్యర్థిగా తర్వాత ఆలోచిద్దాం**

**శశిథరూర్ తీరుపై కాంగ్రెస్ అధినాయకత్వం ఆగ్రహం**
**పార్టీకి సిద్ధాంతాలకు విరుద్ధంగా మోదీపై ప్రశంసలు**
**కేరళ సీఎం అభ్యర్థిని తానేనంటూ ప్రచారం**



**ఢిల్లీ , ఆకాంక్ష :**
వచ్చే ఏడాది కేరళ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ, యూడీఎఫ్ సీఎం అభ్యర్థిగా తనకే మద్దతుందంటూ త్రివేంద్రం ఎంపీ శశిథరూర్ చేసిన ప్రకటన కాంగ్రెస్ పార్టీలో కలకలం రేపింది. సర్వే ఫలితాలను చూపుతూ థరూర్ చేసిన వ్యాఖ్యలపై సీనియర్ నేతలు మురళీధరన్, రమేష్ చెన్నితల తీవ్రంగా స్పందించారు. థరూర్.. మోదీని పొగడటం, పార్టీ విధానాలకు వ్యతిరేకంగా మాట్లాడటంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. థరూర్ వైఖరి పార్టీలో విభేదాలను బయటపెట్టింది. వచ్చే ఏడాది మార్చి-ఏప్రిల్‌లో కేరళ అసెంబ్లీకి ఎన్నికలు జరగనుండగా.. యూడీఎఫ్ సీఎం అభ్యర్థిని తానేనంటూ కాంగ్రెస్ సీనియర్ నేత, తిరువనంతపురం ఎంపీ శశిథరూర్ సంకేతాలిచ్చారు. గతంలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్ష పదవికి పోటీచేసిన శశిథరూర్.. ఈసారి ఓ సర్వేను పంచుకుంటే తనకే ప్రజల మద్దతు ఉందని వెల్లడించారు. దీంతో కేరళ కాంగ్రెస్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముందు ఆయన

మిగతాది 2 లో...

# భట్టి విక్రమార్క కీలక ప్రకటన.. త్వరలోనే 'రోహిత్ వేముల చట్టం'

- ఢిల్లీలో తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సంచలన ప్రకటన
- రోహిత్ వేముల ఆత్మహత్య కేసు బాధ్యులైన వారిని ప్రజల ముందు నిలబెడతా
- త్వరలోనే తెలంగాణలో 'రోహిత్ వేముల చట్టం'
- ఇది కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడుతుందని భట్టి విక్రమార్క అన్నారు

**తెలంగాణ, ఆకాంక్ష :**
ఢిల్లీలో తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సంచలన ప్రకటన చేశారు. రోహిత్ వేముల ఆత్మహత్య కేసును తిరిగి విచారిస్తామని, బాధ్యులైన వారిని ప్రజల ముందు నిలబెడతామని ఆయన స్పష్టం చేశారు. త్వరలోనే తెలంగాణలో 'రోహిత్ వేముల చట్టం' తీసుకువస్తామని, ఇది కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడుతుందని ఆయన అన్నారు. దళితులు, గిరిజనుల గౌరవాన్ని కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. భట్టి విక్రమార్క పూర్తి కామెంట్స్ తెలియాలంటే ఇది చదవండి. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ విద్యార్థి అయిన రోహిత్ వేముల సుమారు 10 సంవత్సరాల క్రితం అనగా 2016, జనవరి 17న ఆత్మహత్య చేసుకుని చనిపోయాడు. అతడి సూసైడ్ తెలంగాలోనే కాక దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ సంఘటనలో స్మృతి ఇరానీ, బండారు దత్తాత్రేయలపై ఆరోపణలు వచ్చాయి. ఈ ఘటన జరిగి సుమారు పదేళ్లు కావొస్తుండగా.. తాజాగా తెలంగాణ ఉప ముఖ్యమంత్రి రోహిత్ వేముల ఆత్మహత్య వ్యవహారాన్ని మరోసారి తెర మీదకు తీసుకువచ్చారు.



మిగతాది 2 లో...

# బీజేపీ నుంచి ఖట్టర్ హిందువు ఔట్

- తెలంగాణ రాజకీయాల్లో ఖట్టర్ హిందూగా పేరు తెచ్చుకున్న రాజాసింగ్
- బీజేపీకి ఘోర అవమానం ఎదురైనా రాజాసింగ్ ఒంటరిగా గెలిచి పార్టీ పరువును కాపాడిన నేత
- 2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తరఫున ఒక్కడే గెలవడంతో రాజాసింగ్‌కు శాసనసభా పక్షనేతగా అవకాశం
- ఖట్టర్ హిందువుగా రాజాసింగ్‌కు పేరు కరుడు గట్టిన హిందువుగా పేరుగాంచిన రాజాసింగ్.

మిగతాది 2 లో...

**తెలంగాణ, ఆకాంక్ష :**
తెలంగాణ రాజకీయాల్లో ఖట్టర్ హిందూగా పేరు తెచ్చుకున్న రాజాసింగ్.. హిందుత్వ పార్టీ అయిన బీజేపీ నుంచి దూరం అయ్యారు. ఇటీవలె కాషాయ



# భారత్‌వైపు నష్టానికి ఒక్క ఆధారమైనా చూపగలరా?

**ఆపరేషన్ సిందూర్‌పై విదేశీ మీడియా తప్పుడు ప్రచారం**
**భారత్ విజయాన్ని తక్కువగా చేయడంపై దోవల్ ఆగ్రహం**
**ఒక్క యుద్ధ విమానం కిటికీ కూడా పగల్లేదని వ్యాఖ్యలు**

**ఢిల్లీ , ఆకాంక్ష :**
ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత సైన్యం విజయాన్ని తక్కువ చేస్తూ విదేశీ మీడియా తప్పుడు కథనాలు ప్రచారం చేయడంతో అజిత్ దోవల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత సైన్యం ఎలాంటి నష్టం లేకుండానే పాకిస్తాన్‌లోని ఉగ్ర స్థావరాలపై దాడి చేసిందని, దీనికి సంబంధించిన ఆధారాలు చూపించాలని ఆయన సవాల్ విసిరారు. అంతేకాకుండా, స్వదేశీ పరిజ్ఞానంతోనే ఈ ఆపరేషన్ విజయవంతమైందని ఆయన అన్నారు. కృత్రిమ మేధస్సు ప్రాధాన్యతను కూడా ఆయన నొక్కి చెప్పారు. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా భారత సైన్యం విజయం గురించి తప్పుడు

# భారత్‌వైపు నష్టానికి ఒక్క ఆధారమైనా చూపగలరా?



ప్రచారం చేసిన విదేశీ మీడియా తీరుపై జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ తీవ్రంగా మండిపడ్డారు. శుక్రవారం ఐఐటీ మద్రాసు 62వ కాన్వకేషన్ సందర్భంగా విదేశీ మీడియాపై దోవల్ విమర్శలు గుప్పించారు. భారత్‌వైపు జరిగిన నష్టం గురించి ఒక్క ఆధారమైనా.. కనీసం ఫోటో అయినా చూపించాలని సవాల్ విసిరారు. 'ఒక కిటికీ అద్దం కూడా పగలలేదు %-% మీరు చూపించగలరా?' అంటూ ప్రశ్నించారు. "పాకిస్థాన్ ఇలా చేసింది, అలా చేసింది అని విదేశీ మీడియా చెబుతుంది.. కానీ మీరు ఒక్క ఫొటో చూపించండి.. భారత యుద్ధ విమానంలో కనీసం పగిలి అద్దమైనా చూపించండి... కానీ వారు చూపించేవి ఏంటంటే పాకిస్థాన్‌లో 13 ఎయిర్ బేస్‌లు మే 10కు ముందు, తరువాత ఎలా నాశనం అయ్యాయో చూపించే ఫోటోలే' అని దొవాల్ తేల్చిచెప్పారు అజిత్ దోవల్ వివరించిన ప్రకారం ఆపరేషన్ సిందూర్ సమయంలో మే 9, అర్ధరాత్రి నుంచి మే 10 ఉదయం మధ్య భారత వైమానిక దళం ఇతర విభాగాల సహకారంతో పాకిస్థాన్ వాయుసేన స్థావరాలపై క్షిపణి దాడులు చేసింది. వీటిలో 15కిపైగా బ్రహ్మోస్ క్షిపణలు ఉన్నాయి. పాక్ వైమానిక దళ సామర్థ్యాన్ని అడ్డుకోవడంతో పాటు చైనాపై ఆధారపడిన దాని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు కూడా పూర్తిగా అస్తవ్యస్తమయ్యాయని రక్షణ వర్గాలు తెలిపాయి. "మేము 9 ఉగ్ర స్థావరాలను నిర్దిష్టంగా ఎంచుకున్నాం. అవి భారత సరిహద్దుల్లో కాకుండా పాక్ అంతర్భాగాల్లో ఉన్నాయి... మొత్తం ఆపరేషన్‌కు 23 నిమిషాలు మాత్రమే పట్టింది.. పాక్‌లోని సర్గోధా, రహీం యార్ ఖాన్, చక్లాలా, నూర్ ఖాన్ ఎయిర్ బేస్‌లపై దాడులు జరిగాయి." అని దోవల్ తెలిపారు. ఆపరేషన్ సిందూర్ విజయాన్ని స్వదేశీ సాంకేతికతకు క్రెడిట్ ఇచ్చిన దోవల్.. "మనం రూపొందించిన టెక్నాలజీ పట్ల గర్వపడుతున్నాం. బ్రహ్మోస్, ఇంటిగ్రేటెడ్ ఎయిర్ కమాండ్ అండ్ కంట్రోల్ సిస్టమ్, మన సొంత రాడార్లు ఇవన్నీ ఆపరేషన్ సింధూర్‌ను విజయవంతం చేశాయి" అన్నారు. పాక్ డ్రోన్ల దాడులను తిప్పికొట్టడంలో భారత్ దేశీయంగా తయారుచేసిన ఆకాశ్ మిస్సైల్ సిస్టమ్ కీలక పాత్ర పోషించింది. రఫేల్ యుద్ధ విమానాన్ని కూల్చేశామని పాక్ గోబెల్స్ ప్రచారం చేయగా.. అందులో నిజం లేదని భారత్ ఆధారాలతో సహా బయటపెట్టింది. ఏప్రిల్ 22నాటి పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా మే 7న భారత్ పాక్, పీఓకేలో 9 ఉగ్ర స్థావరాలపై వైమానిక దాడులు జరిపింది. అనంతరం పాక్ ప్రతిదాడులకు తిప్పికొడుతూ భారత వాయుసేన మే 9 రాత్రి దాని వైమానిక స్థావరాలు, రాడార్ కేంద్రాలపై విరుచుకుపడి ధ్వంసం చేసింది. ఈ దెబ్బకు పాకిస్థాన్ కాళ్లబేరానికి రావడంతో రెండు దేశాల డీజీఎంఓలు మధ్య కాల్పులు విరమణ ఒప్పందం (%జవంంయ్‌అశీఅ శీట ఎశీర్‌అశ్రీఱ్‌ఱవం%) జరిగిన ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టాయి. ఇక, ప్రసంగంలో భాగంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (%నూ×%) ప్రాధాన్యతను గురించి దోవల్ మాట్లాడుతూ.. "ఏఐ ప్రతి సంవత్సరాన్ని మలుపు తిప్పేలా మారుస్తుంది. ఇది మెడిసిన్, రక్షణ, ఫైనాన్స్, రోబోటిక్స్ వంటి రంగాల్లో విస్తృతంగా ప్రభావం చూపుతుంది. భారత్ దీన్ని ప్రధాన ప్రాధాన్యతగా తీసుకోవాలి' అని ఆయన సూచించారు. ఆపరేషన్ సింధూర్ భారత్‌కి సైనిక విజయంలో ఒక మైలురాయి అని,. విదేశీ మీడియా పాకిస్థాన్‌కు మద్దతుగా ప్రచారం చేసినా, ప్రామాణిక ఆధారాలు మాత్రం భారత్ విజయాన్ని చాటుతున్నాయని అజిత్ దోవల్ స్పష్టం చేశారు.

## ఇందిరమ్మ క్యాంటీన్లలో టిఫిన్స్

రూ.5కే భోజనం పెడుతూ.. పేద వారి కడుపు నింపుతున్న అన్నపూర్ణ క్యాంటీన్లనే.. ఇందిరమ్మ క్యాంటీన్లుగా మార్చనున్నారు. ఇకపై వీటిల్లో మధ్యాహ్న భోజనంతో పాటుగా ఉదయం పూట టిఫిన్ కూడా అత్యంత తక్కువ ధరకే అందించేందుకు రేవంత్ సర్కార్ ముందుకు వచ్చింది. దీనిలో భాగంగా ఇందిరమ్మ క్యాంటీన్ల ద్వారా అందించబోయే టిఫిన్లకు సంబంధించి.. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(జీహెచ్ఎంసీ) మెనూ సిద్ధం చేసింది. వీటిల్లో ఇడ్లీ, పూరీ, ఉప్మా, పొంగల్‌తో పాటుగా మిల్లెట్ టిఫిన్లు కూడా అందించనున్నారు. జీహెచ్ఎంసీ నిర్ణయం మేరకు.. ప్రజల నుంచి ఒక్కో టిఫిన్‌కు కేవలం రూ.5 మాత్రమే వసూలు చేయనుంది. జీహెచ్ఎంసీలో వడ్డించే టిఫిన్‌కు సాధారణంగా రూ.19 ఖర్చవుతుండగా.. జనాల నుంచి రూ.5.. మిగతా రూ.14 ఖర్చును ప్రభుత్వమే భరించేందుకు సిద్ధమవుతుంది. హరే కృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ రూపొందించిన టిఫిన్ మెనూను అమలు చేయనున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మిల్లెట్ ఆహారానికి అధిక ప్రాధాన్యతనిస్తూ రోజుకో రకమైన అల్పాహారాన్ని.. అత్యంత తక్కువ ధరకే సామాన్యులకు అందించనున్నారు. ఈ మెనూలో భాగంగా 6 రోజుల పాటు ఒక్కో రోజు ఒక్కో రకం టిఫిన్ వడ్డించనున్నారు. మెనూలో ఉన్న టిఫిన్ లిస్ట్ రోజు వారిగా ఇలా ఉండబోతుంది.

1వ రోజు: మిల్లెట్ ఇడ్లీ (3), సాంబార్, చట్నీ/పొడి
2వ రోజు: మిల్లెట్ ఉప్మా, సాంబార్, మిక్స్ చట్నీ
3వ రోజు: పొంగల్, సాంబార్, చట్నీ
4వ రోజు: ఇడ్లీ (3), సాంబార్, చట్నీ
5వ రోజు: పొంగల్, సాంబార్, చట్నీ
6వ రోజు: పూరీ (3), ఆలూ కూర్మా

ఇందిరమ్మ క్యాంటీన్లలో వడ్డించే ప్రతి టిఫిన్‌కు సరిపోయేలా ఖచ్చితమైన గ్రాముల వారీగా పదార్థ పరిమాణాలూ నిర్ణయించారు. ఉదాహరణకి మిల్లెట్ ఇడ్లీ తీసుకుంటే.. ఒక్కో ఇడ్లీ 45 గ్రాములు, సాంబార్ 150 గ్రాములు, చట్నీ 15 గ్రాములుగా ఉండనుంది. ఇందిరమ్మ క్యాంటీన్ల కోసం జీహెచ్ఎంసీ 139 ప్రాంతాల్లో కొత్త కంటైనర్లను ఏర్పాటు చేస్తోంది. ఇందుకోసం మొత్తం రూ.11.43 కోట్ల ఖర్చు చేయనున్నారు. ఈ క్యాంటీన్‌లలో నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలను పాటిస్తూ, పౌష్టికాహారాన్ని అందించడమే లక్ష్యం. పేద, మధ్య తరగతి ప్రజల కోసం రూపొందించిన ఈ పథకం.. వారికి తక్కువ ధరకే ఆరోగ్యకరమైన అల్పాహారాన్ని అందించడంలో మైలురాయిగా నిలవనుంది అంటున్నారు అధికారులు.



# అది పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కాదు కవర్ పాయింట్ ప్రజెంటేషన్

తెలంగాణకు ద్రోహం చేసింది కాంగ్రెస్ పార్టీ. అజ్ఞానం, అహంకారంతో రేవంత్ రెడ్డి ఇష్టమొచ్చినట్లు మాట్లాడారు. 299:512 శాశ్వత ఒప్పందం చేసుకున్నారని పదే పదే అబద్ధం చెప్పడం సిగ్గుచేటు. తాత్కాలిక నీటి వినియోగం, నీటి పంపకానికి తేడా తల్వకుండా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాడు. నీటి వినియోగం కేఆర్ఎంబీ చేస్తుంది, నీటి పంపకం ట్రిబ్యునల్ చేస్తుంది. నీటి వినియోగం ఆ ఏడాదికి మాత్రమే పరిమితం, నీటి పంపకం శాశ్వతమైంది. శాశ్వతంగా పంపిణీకి సంతకాలు పెట్టామని చెప్పడం పచ్చి అబద్ధం అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

### సెక్షన్ 3 సాధించింది కేసీఆర్..

ఉమ్మడి ఏపీలో నాటి కాంగ్రెస్ పాలకులు ఇదే జానారెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వంటి చేతగాని నాయకుల వల్ల, పెదవులు మూసుకోవడం వల్ల 299 మనకు కేటాయించడం జరిగింది. ఆనాడు కిరణ్ కుమార్ రెడ్డి శాసన సభలో ప్రవేశపెట్టారు, అది శాసన సభ రికార్డుల్లో కూడా ఉంది. ఆనాటి కాంగ్రెస్ జస్టిస్ శ్రీ కృష్ణ కమిటికి ఇచ్చిన నివేదికలోనూ గోదావరిలో 968, కృష్ణాలో 299 టిఎంసీలు కేటాయించిన విషయం చెప్పారు. గోదావరిలో 968 టీఎంసీలు ఇచ్చింది కాంగ్రెస్ అని గొప్పలు చెబుతున్న రేవంత్ రెడ్డి, కృష్ణాలో 299 ఇచ్చి అన్యాయం చేసిన విషయం ఎందుకు దాచి పెడుతున్నావు. పదో తరగతి పిల్లవాడిని అడిగినా చెబుతారు.. శాశ్వత ఒప్పందం కేసీఆర్ చేసి ఉంటే, సెక్షన్ 3 కోసం కేసీఆర్ ఎందుకు అడుగుతారు. నదీ పరివాహక ప్రాంతం ఆధారంగా కృష్ణా నదిలో పున: పంపిణీ చేయాలని ఎందుకు అడిగారు. రాష్ట్రం ఏర్పడిన 42వ రోజునే ఢిల్లీలో సెక్షన్ 3 కింద నీళ్ళు పంపిణీ చేయండి, 299 ఇచ్చి అన్యాయం చేసారు, 68శాతం నదీ పరివాహక ప్రాంతం ఆధారంగా నీటి వాటా ఇవ్వాలని కేసీఆర్ అడిగారు. సెక్షన్ 3 కోసం కేసీఆర్ ఉమా భారతిని కలిసారు, నితిన్ గడ్కరి, షెకావత్ , ప్రధానిని కలిసారు. సుప్రీం కోర్టు గడప తొక్కి, నిర్విరామ పోరాటం చేసి సెక్షన్ 3 సాధించింది కేసీఆర్ అని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

### ట్రిబ్యునల్ సాధించింది కేసీఆరే

నీటి పంపకం అనేది ట్రిబ్యునల్ చేస్తది, ఆ ట్రిబ్యునల్ సాధించింది కేసీఆరే రేవంత్ రెడ్డి గారూ.. ఈరోజు మనకు 763 టీఎంసీల కోసం న్యాయవాదులు, ఇరిగేషన్ శాఖ పోరాటం చేస్తున్నది. దానిపై దృష్టి పెట్టండి. ఇదే రేవంత్ ప్రభుత్వం వచ్చి 20 నెలలు అయ్యింది. 299 టీఎంసీలు చాలని 2025లో ఉత్తమ్, రేవంత్ సంతకాలు పెట్టుకొని వచ్చారు. 299 టీఎంసీలకు మీరెందుకు సంతకాలు పెట్టారు? అని హరీశ్‌రావు నిలదీశారు.

### వెటకారం వదిలి తెలంగాణకు ఉపకారం చేసే మంచి బుద్దితో నడుచుకో

కొద్ది నెలల్లో కృష్ణాలో మంచి వాటా రాబోతున్నది. అహంకారం, వెటకారం వదిలి తెలంగాణకు ఉపకారం చేసే మంచి బుద్దితో నడుచుకో రేవంత్ రెడ్డి. అజ్ఞానం అని రేవంత్ ను బాధతో అంటున్న. గోదావరిలో 1000, కృష్ణాలో 500 ఇచ్చి ఎన్ని నీళ్లన్నా తీసుకుపో అని చంద్రబాబుకు రేవంత్ ఆఫర్ ఇచ్చిండు. ఇది అజ్ఞానం కాదా. గోదావరిలో మన వాటా 1000 కాదు, 2918 కావాలని కేసీఆర్ అడిగారు. ఇదే విషయం బయట పెడితే నాలుక కరుచుకున్నరు. అజ్ఞానాన్ని సవరించుకునే ప్రయత్నం చేసిండు. రేవంత్ రెడ్డి మాత్రమే కాదు ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా అజ్ఞానిలా మాట్లాడుతున్నారు. నీటిపారుదల శాఖ మంత్రిగా ఉండి మన నీటి హక్కుల గురించి తెలవక పోవడం బాధాకరం. కృష్ణాలో ఒకవైపు 763 టీఎంసీల కోసం పోరాటం చేస్తుంటే, ఉత్తమ్ మొన్న 573 టీఎంసీలు చాలు అని అన్నడు. రేవంత్, ఉత్తం మాటలు రాష్ట్ర ప్రయోజనాలకు గొడ్డలి పెట్టు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

### బేసిన్ల గురించి తెల్వని ఆయన సీఎం.. బేసిక్స్ తెల్వని ఆయన నీటి పారుదల శాఖ మంత్రి

చంద్రబాబు చెప్పినట్లు పని చేస్తున్నరా, రాష్ట్రం కోసం పని చేస్తున్నరా..? గోదావరి, కృష్ణాలో 1000, 500 టీఎంసీలు చాలు అనడం అజ్ఞానంతో మాట్లాడిన మాటలు. బాగా చదువుకొని, ఇంజినీర్లతో మాట్లాడి తెలుసుకొండి. బేసిన్ల గురించి తెల్వని ఆయన సీఎం అయ్యిండు, బేసిక్స్ తెల్వని ఆయన నీటి పారుదల శాఖ మంత్రి అయ్యిండు. నేనే వాదనలు వినిపించిన అనే ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ మాత్రం తెల్వదా..? అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

# భట్టి విక్రమార్క కీలక ప్రకటన.. త్వరలోనే 'రోహిత్ వేముల చట్టం'

ఈ సందర్భంగా ఆయన తెలంగాణ బీజేపీ నూతన అధ్యక్షుడు రామచందర్ రావుపై సంచలన ఆరోపణలు చేశారు. ఆ వివరాలు. ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రోహిత్ వేముల ఆత్మహత్యపై ముఖ్యమైన వ్యాఖ్యలు చేశారు. 2017లో హైదరాబాద్ యూనివర్సిటీలో రోహిత్ వేముల ఆత్మహత్య చేసుకున్నాడు. ఆ ఘటన దేశాన్ని కుదిపేసింది. ఆత్మహత్యకు కారకులైన వారిని ప్రజల ముందు నిలబెట్టాలని భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు. రోహిత్ వేముల కేసును మళ్లీ విచారణ చేస్తామని, తెలంగాణలో త్వరలోనే 'రోహిత్ వేముల చట్టం' తీసుకువస్తామని ఆయన చెప్పారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ 2017లో రోహిత్ వేముల ఆత్మహత్య దేశాన్ని షేక్ చేసిందన్నారు. రోహిత్ వేముల సూసైడ్ లేఖలో చాలా విషయాలు రాశాడని ఆయన గుర్తు చేశారు. హెచ్‌సీయూలో అడ్మిషన్‌తో పాటుగా తాడు, విషం ఇవ్వాలని ఆవేదన వ్యక్తం చేశాడని భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు. రోహిత్ వేముల రాసిన మాటలు దేశాన్ని కదిలించాయని ఆయన అన్నారు. రోహిత్ వేముల హైదరాబాద్ యూనివర్సిటీలో ఆత్మహత్య చేసుకున్నారు. ఆత్మగౌరవం కోసం పోరాడుతున్న వారిని ఏబీవీపీకి చెందిన సుశీల్ కుమార్ అడ్డుకున్నారని.. వీసీకి ఫిర్యాదు చేశారని భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు. తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోలేదని భట్టి ఆరోపించారు. ఇప్పుడు అదే వ్యక్తికి ఢిల్లీ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగం ఇచ్చారని.. దేశంలో జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలు గమనించాలని భట్టి కోరారు. అంబేద్కర్ స్టూడెంట్ అసోసియేషన్ విద్యార్థులపై.. నేటి తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు ఒత్తిడి తెచ్చారని భట్టి ఆరోపించారు. హెచ్‌సీయూవీసీపై ఒత్తిడి తెచ్చిన వ్యక్తిని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించింది. అంటే దళితులను ఇబ్బంది పెట్టిన వారికి బహుమతి ఇచ్చినట్లే అని భట్టి విమర్శించారు. రోహిత్ వేముల కేసును మళ్లీ విచారించాలని కోర్టును ఆశ్రయించామని భట్టి చెప్పారు. త్వరలోనే తెలంగాణలో 'రోహిత్ వేముల చట్టం' తీసుకురావాలని అనుకుంటున్నామని ఆయన అన్నారు. ఇది కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడేందుకు ఒక ఆయుధంలా పనిచేస్తుందని భట్టి అభిప్రాయ పడ్డారు. భారత రాజ్యాంగం అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు ఇచ్చింది. దళితులు, గిరిజనులు గౌరవంగా బతకాలని మేము కోరుకుంటున్నాము. అలాంటి వర్గాలను భయపెట్టి, అణగదొక్కే విధానాలను తిప్పికొడతామని భట్టి తెలిపారు.

# ఢిల్లీలో మరోసారి భూకంపం

కోసం కథనం చదవండి. దేశ రాజధాని ఢిల్లీలో వరుసగా రెండో రోజు భూప్రకంపనలు చోటుచేసుకున్నాయి. శుక్రవారం సాయంత్రం రిక్టర్ స్కేల్‌పై 3.7 తీవ్రతతో భూప్రకంపలు నమోదైనట్టు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ తెలిపింది. గురువారం కూడా ఢిల్లీలో 4.4 తీవ్రతతో భూకంపం వచ్చింది. తాజా భూకంప కేంద్రాన్ని హర్యానాలోని ఝజ్జర్‌లో గుర్తించారు. గురువారం నాటి భూకంప కేంద్రం కూడా ఇక్కడే ఉండటం గమనార్హం. "శుక్రవారం రాత్రి 7.49 గంటలకు 3.7 తీవ్రతతో భూకంపం సంభవించింది.. హర్యానాలోని ఝజ్జర్‌లో భూకంప కేంద్రం 10 కిలోమీటర్ల లోతులో ఉంది" అని ఎన్సీఎస్ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. ఈ ఏడాది ఫిబ్రవరి 17న కూడా ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో రిక్టర్ స్కేల్‌పై 4 తీవ్రతతో భూకంపం వచ్చింది. తూర్పు ఢిల్లీకి 9 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం 5 కిలోమీటర్ల లోతున ఉన్నట్టు గుర్తించారు. భూప్రకంపనలతో వణికిపోయిన ఢిల్లీవాసులు.. భయపడి వీధుల్లోకి పరుగులు తీశారు. ఇక, జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ ప్రకారం.. ఢిల్లీ భూకంపాల జోన్ 4లో ఉంది. జోన్ 4 అంటే భూకంపాల ముప్పు అధికం. ఈ ప్రాంతంలో మధ్యస్థ నుంచి భారీ భూకంపాలు సంభవించే అవకాశాలు ఉంటాయి. దేశ రాజధాని ఢిల్లీ భూకంపాలకు ప్రభావితమయ్యే ప్రాంతాలలో ఒకటిగా పరిగణిస్తున్నారు. ఇది హిమాలయ పర్వత పరిధికి సమీపంగా ఉండటంతో, భూకంప ప్రకంపనలు రావడం అత్యంత సాధారణం. ఇండియా-యూరేషియా టెక్టోనిక్ ప్లేట్ల తాకిడి వల్ల ఈ ప్రాంతం భూకంపపరంగా అత్యంత క్రియాశీలకంగా మారింది. ఇటీవల ఢిల్లీ ప్రాంతానికి సమీపంలోని ఝజ్జర్, రోహతక్ (హర్యానా) వంటి స్థానిక కేంద్రాల నుంచి వచ్చిన ప్రకంపనలతో పాటు, హిమాచల్ ప్రదేశ్, నేపాల్, అఫ్గనిస్థాన్ వంటి దూర ప్రాంతాల భూకంపాల ప్రభావం కూడా ఢిల్లీపై ఉన్న సందర్భాలు ఉన్నాయి. ఢిల్లీ నగరంలో అత్యధిక జనసాంద్రత, అనియంత్రిత నిర్మాణాలు, పాడుపడిన వసతులు, బలహీన మౌలిక సదుపాయాలు ఈ భూకంప ప్రమాదాన్ని మరింత తీవ్రమయ్యేలా చేస్తున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పాత ఢిల్లీ ప్రాంతాలు, స్వతంత్రంగా నిర్మించిన అప్రమాణిక భవనాలు, భూకంప నిరోధక నిర్మాణ నిబంధనలను పాటించని కట్టడాలకు ముప్పు అధికంగా ఉంది. "ఢిల్లీ పెద్దగా భూకంప కేంద్రంగా మారకపోయినా, సమీప ప్రాంతాలలో జరిగే ప్రకంపనలు నగరాన్ని గణనీయంగా ప్రభావితం చేయగలవు. అందువల్ల భవన నిర్మాణ నిబంధనలు, భూకంప మౌలిక సదుపాయాలను అత్యవసరంగా పటిష్టపరచాలి" అని నిపుణులు డిమాండ్ చేస్తున్నారు. నగర నిర్మాణంలో వ్యవస్థాపిత నిర్లక్ష్యం, జనసాంద్రత, పాత బహుళ అంతస్తుల భవనాలు వంటివి ఘోర విపత్తుగా మార్చే అవకాశం ఉంది.

# మోదీని పొగడటం ఆపండి



ఏ పార్టీలో ఉన్నారో తెలుసుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నేత మురళీధరన్ చురకలంటించారు. పార్టీలో చాలా మంది సీనియర్ నేతలు ఉన్నారని, సీఎం పదవి సర్వేలో ముందున్న వారికే దక్కదని అన్నారు. ఇటీవల అపరేషన్ సిందూర్ విషయంలో కాంగ్రెస్ పార్టీ వైఖరికి విరుద్ధంగా ప్రధాని మోదీ పొగడ్తల్లో ముంచెత్తుతున్నారు. ఆయన విధానాలను మెచ్చుకున్నారు శశిథరూర్. అంతేకాదు, అంతర్జాతీయ వేదికలపై భారత్‌ను సమర్థించడంలో భాగస్వామిగా మారారు. ఇది కాంగ్రెస్ పార్టీని తీవ్ర ఆగ్రహానికి గురిచేసింది. థరూర్ తన అధికారిక ఎక్స్ (%ఙఉవతీ%) ఖాతాలో ఓ సర్వేను పంచుకున్నారు. అందులో 28.3 శాతం ప్రజలు తనను కేరళకు తగిన నేతగా పేర్కొన్నారు. అయితే, ఈ పోస్టు కాంగ్రెస్ నాయకుల్లో అసంతృప్తిని రేకెత్తించింది. మురళీధరన్ దీనిపై ఘాటుగా స్పందించారు: "శశిథరూర్ ఏ పార్టీలో ఉన్నాడో ముందుగా స్పష్టత తీసుకురావాలి. ఎవరైనా సర్వేల్లో ముందుంటే, ముఖ్యమంత్రి పదవి వారికి దక్కుతుంది అన్న నియమం లేదు. మేము అసెంబ్లీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పెట్టుకున్నాం.. ఇలాంటి అనవసర వివాదాలు జోలికి మేము పోవడం లేదు" అని కౌంటర్ ఇచ్చారు. థరూర్ ఇటీవల నరేంద్ర మోదీపై ప్రశంసలు కురిపించిన నేపథ్యంలో.. కాంగ్రెస్ వర్గాలు అసంతృప్తిగా ఉన్నాయి. అలాగే, ఎమర్జెన్సీకి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా మళయాల పత్రికకు రాసిన వ్యాసంలో ఇందిరా గాంధీ, ఆమె కుమారుడు సంజయ్ గాంధీలపై శశిథరూర్ విమర్శలు చేయడం గమనార్హం. సీనియర్ నేత రమేశ్ చెన్నితాల మాట్లాడుతూ.. "ఒక పార్లమెంట్ సభ్యుడు, పైగా సీడబ్ల్యూసీ సభ్యుడిగా ఉండే వ్యక్తి ప్రధాని మోదీని ప్రశంసించడం అసహ్యం. ఇది దేశవ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలకు బాధాకరం. ఇది చాలా సీరియస్ విషయం" అని దుయ్యబట్టారు. 'పార్టీలో ముఖ్యమంత్రి అభ్యర్థి ఎంపికకు ఒక వ్యవస్థ, నియమాలు ఉన్నాయి. ఎవరు సర్వేలో ముందున్నారన్నది ముఖ్యమేమీ కాదు. అనుభవజ్ఞులైన ఇతర నేతలూ అందులో పరిగణనలోకి వస్తారు' అని మురళీధరన్ వివరించారు. ఇటీవల పహల్గామ్ ఉగ్రదాడిపై చేసిన వ్యాఖ్యలు కూడా పార్టీలో చర్చనీయాంశమయ్యాయి. కొందరు నేతలు ఆయన్ను విమర్శిస్తూ.. క్లిష్ట సమయంలో పార్టీని రక్షించాల్సింది పోయి రక్షణలో పడేశారని ఆరోపిస్తున్నారు. కేరళలో ప్రస్తుతం లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ (%ాణఖీ%) అధికారం లో ఉంది. పినరయి విజయన్ నేతృత్వంలోని ఎల్డీఎఫ్ సర్కారు పదవీకాలం 2026లో ముగియనుంది. తదుపరి ఎన్నికలు 2026 ఏప్రిల్లో జరగనున్నాయి. కాగా, థరూర్ ప్రవర్తన, వైఖరి కేరళ కాంగ్రెస్‌లో విభేధాలను స్పష్టంగా బయటపెట్టింది. పార్టీ అధిష్ఠానం రంగంలోకి దిగి అంతర్గత సమన్వయాన్ని తీసుకొచ్చి, వ్యక్తిగత ప్రచారాలకు కట్టడిచేయకుంటే యూడీఎఫ్ అధికారంలోకి రావడం కష్టం అయ్యే ప్రమాదం ఉంది

# జెడ్పీహెచ్ఎస్ పొత్కపల్లిలో కేడీసీసీ బ్యాంక్ ఆధ్వర్యంలో బ్యాంకింగ్ అవగాహన కార్యక్రమం...




**ఓదెల,పెద్దపల్లి (ఆకాంక్ష న్యూస్) :** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని జెడ్పీహెచ్ఎస్ పొత్కపల్లి పాఠశాలలో కేడీసీసీ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్యాంకింగ్ అవగాహన కార్యక్రమం విద్యార్థుల్లో చైతన్యాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ కుమారస్వామి స్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులకు బ్యాంక్ ఖాతా ప్రారంభ విధానం,డబ్బు డిపాజిట్ లేదా విత్‌డ్రా చేయడం, క్రెడిట్ ఓచర్, డెబిట్ ఓచర్ వంటి విషయాలను విపులంగా వివరించారు.బ్యాంక్ ఖాతా ప్రారంభానికి అవసరమైన సర్టిఫికెట్లు, వివరాలు తెలియజేశారు.

### ఆన్‌లైన్ భద్రతపై సూచనలు:

వీడియో గేమ్స్ ఆడేటప్పుడు వచ్చే లింకులను క్లిక్ చేయకూడదని, ఇలా చేస్తే బ్యాంక్ ఖాతా దొంగిలింపు ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఎటిఎం ద్వారా డబ్బు ఎలా తీసుకోవాలో,ఆన్‌లైన్ పేమెంట్స్ ఎలా సురక్షితంగా చేయాలో వివరించారు. డబ్బు పొదుపు అలవాటు, బ్యాంకుల్లో డబ్బు సురక్షితత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ప్రత్యూష, ఫీల్డ్ ఆఫీసర్ సందీప్ కుమార్, బ్యాంక్ సిబ్బంది శ్రీకాంత్, భాస్కర్, శివకుమార్, రాము, పాక్స్ సీఈఓ అంజి రెడ్డి, చైర్మన్ సుమన్ రెడ్డి,పాఠశాల హెడ్‌మాస్టర్ సాంబయ్య మరియు ఉపాధ్యాయ సిబ్బంది ఈ కార్యక్రమానికి విశేషంగా సహకరించారు. కార్యక్రమం ముగింపులో బ్యాంక్ అధికారులు విద్యార్థులకు నోటుబుక్స్, పెన్లు పంపిణీ చేశారు.

# కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు

**ఓదెల, పెద్దపల్లి (ఆకాంక్ష న్యూస్) :** పెద్దపెల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు%ు% కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ జన్మదినాన్ని పురస్కరించుకొని నిండు నూరేళ్లు,సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ప్రత్యేక పూజలు చేయించారు. ఈ సందర్భంగా కొలనూరు అంబేద్కర్ సెంటర్ లో కేక్ కట్ చేసి ఎస్సీ కాలనీ ప్రైమరీ స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్,పెన్స్ మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కైరునిసా తాజ్, పుల్ల సదయ్య గౌడ్, కొంగర అనిల్, అనిల్ రావు,పృథ్వీరాజ్,కారంగుల నవీన్,దేవరకొండ శ్రీనివాస్ చారి,దాత రాకేష్,గొడుగు బిక్షపతి,చిన్నాల సుమన్, రాజు,గోపగోని తిరుపతి,మడపు శ్రీకాంత్, ఉప్పు శ్రీకాంత్,రాకేష్,బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది...

# కల్తీ కల్లు ఘటనపై ఎక్సైజ్ సీఐ సస్పెండ్

**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్):** బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల చోటుచేసుకున్న కల్తీ కల్లు ఘటన కలకలం రేపింది. ఈ ఘటనలో అధికార పరంగా నిర్లక్ష్యం వహించినట్టు భావించిన ఎక్సైజ్ శాఖ అధికారులు, బాలానగర్ ఎక్సైజ్ సీఐ వేణు కుమార్‌ను సస్పెండ్ చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.ప్రాంతంలో కల్తీ కల్లు తయారీ, విక్రయానికి సంబంధించి పోలీసులకు ముందే సమాచారం అందినప్పటికీ, సంబంధిత అధికారులు సమయానికి చర్యలు తీసుకోకపోవడంతో ఈ చర్యలు తీసుకున్నట్టు అధికారులు తెలిపారు. కల్తీ కల్లు కారణంగా ఆరోగ్యపరంగా పలువురు ప్రజలు తీవ్రంగా బాధపడినట్టు సమాచారం. ఘటనపై పోలీసులు, ఎక్సైజ్ శాఖలు విస్తృతంగా దర్యాప్తు కొనసాగిస్తున్నాయి.

# మహిళా స్వయం సహాయక సంఘాలకు పండుగలా వడ్డీ లేని రుణాల విడుదల...



**హైదరాబాద్ (ఆకాంక్ష న్యూస్):** రాష్ట్రంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు పండుగ వాతావరణం నెలకొంది. ఆర్థిక శాఖ తాజాగా రూ.344 కోట్ల వడ్డీలేని రుణాలను విడుదల చేసింది. ఈ నిధుల్లో రూ.300 కోట్లు గ్రామీణ మహిళా సంఘాలకు, మరో రూ.44 కోట్లు పట్టణ మహిళా సంఘాలకు మంజూరయ్యాయి.ఈ నిధులను %ుాజు్ర%ా (సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ)కి బదిలీ చేసింది. రేపటి నుంచీ జూలై 18 వరకు ఈ మొత్తాలు వివిధ మహిళా సంఘాల ఖాతాల్లోకి జమ కానున్నాయి. అలాగే, అన్ని నియోజకవర్గాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు చెక్కులను మహిళా సంఘాలకు పంపిణీ చేయనున్నారు.ఈ సందర్భంగా ప్రమాద బీమా, లోన్ బీమా చెక్కులూ ప్రజాప్రతినిధులు అందజేయనున్నారు. గతంలో %దీ=ూ% ప్రభుత్వం హయాంలో వడ్డీ లేని రుణాల చెల్లింపులు నిలిచిపోయి, రూ.3000 కోట్లకు పైగా బకాయిలు పెరిగిన విషయం తెలిసిందే. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మాత్రం సకాలంలో వడ్డీలేని రుణాల చెల్లింపులు జరిగి, మహిళా సంఘాల ఆర్థిక కార్యకలాపాల్లో అనూహ్యంగా వృద్ధి చోటు చేసుకుంది.మంత్రి సీతక్క చొరవతో మహిళా సాధికారతకు మరింత బలమిచ్చే కార్యక్రమాల అమలు వేగంగా కొనసాగుతోంది.

## మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో పాముకాటు విషాదం...



**మంచిర్యాల(ఆకాంక్ష న్యూస్) :** బెల్లంపల్లి పట్టణంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. గురువారం అర్ధరాత్రి ఒంటిన్నర సమయంలో బెల్లంపల్లి బస్తీ మార్కెట్ ప్రాంతానికి చెందిన జనగాం ప్రవీణ్, అతని కుమారుడు వేదాంతపై పాము దాడి చేసింది. ఈ ఘటనలో చిన్నారి వేదాంత తీవ్రంగా విషపూరితంగా పాముకాటుకు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. తండ్రి ప్రవీణ్‌ను స్థానికులు తక్షణమే ఆసుపత్రికి తరలించగా, ప్రస్తుతం అతనికి చికిత్స కొనసాగుతోంది. మృతుడి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.

# ఓదెలలోని ఇందుర్తి పాఠశాలలో తాగుబోతుల ఇష్టరాజ్యం

- విద్యార్థుల భద్రత ప్రశ్నార్థకం...!
- భద్రత కోణంలో తీవ్ర లోపం - కాంపౌండ్ అవసరం
- శిధిల భవనంలో చదువుకునే పిల్లలు - తల్లిదండ్రుల భయం..



**ఓదెల,పెద్దపల్లి(ఆకాంక్ష న్యూస్) :** ఓదెల మండలంలోని ఇందుర్తి గ్రామంలో ఉన్న మండల ప్రజా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణం ఇప్పుడు తాగుబోతుల ఆటవికానికి అడ్డాగా మారింది. బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పాఠశాల ఆవరణలోకి చొరబడి మద్యం సేవించి అక్కడే ఖాళీ సీసాలు, సిగరెట్లు, తినుబండారాలు వదిలేసి వెళ్లిన ఘటన స్థానికంగా కలకలం రేపింది.ఉదయాన్నే పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆ దృశ్యాలను చూసి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. “చదువు నేర్పే పుణ్యక్షేత్రమైన పాఠశాల ఇలా చెడ్డ వ్యసనాల వేదికగా మారడం దురదృష్టకరం. నేటి విద్యార్థులే రేపటి పౌరులు. వారి భవిష్యత్తును భద్రంగా కాపాడే బాధ్యత సమాజానిదే,” అని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆవేదన వ్యక్తం చేశారు.

### భద్రత కోణంలో తీవ్ర లోపం - కాంపౌండ్ అవసరం....

పాఠశాల చుట్టూ compound wall లేకపోవడంతో రాత్రివేళల్లో ఎవరైనా స్వేచ్ఛగా ప్రవేశించగలగడం, చీకట్లో ఇష్టారాజ్యం సాగించగలగడం స్థానికుల్లో ఆందోళన కలిగిస్తోంది. ఉపాధ్యాయులు అధికారులను వేడుకుంటూ, వెంటనే పాఠశాల చుట్టూ గోడ కట్టించి, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

### శిధిల భవనంలో చదువుకునే పిల్లలు - తల్లిదండ్రుల భయం...

పాఠశాల భవనం పూర్తిగా శిధిలంగా మారిందని, వర్షాకాలంలో ఎప్పుడైనా కూలిపోవచ్చన్న భయం తల్లిదండ్రులను వెంటాడుతోంది. “మేమే చదివిన పాఠశాలలో ఇప్పుడు మా పిల్లల్ని చదివిస్తున్నాం. కానీ భవనం చాలా ప్రమాదకరంగా ఉంది. భద్రతా ప్రమాణాలు లేవు. ఆందోళన చెందుతున్నాం,” అని తల్లిదండ్రులు తెలిపారు.

### పిల్లలకు స్కూల్ చేరుకోవడమే ఓ సవాల్...

పాఠశాల గ్రామానికి దూరంగా ఉండడం, ప్రధాన రహదారి వెంట వాహనాల రద్దీ ఎక్కువగా ఉండటం వల్ల చిన్నారులు స్కూల్ చేరడంలోనూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రధానోపాధ్యాయుడు తాత్కాలికంగా వాహన ఏర్పాట్లు చేసినా, ఆర్థిక భారంగా మారుతుందని తల్లిదండ్రులు పేర్కొన్నారు.

### కార్పొరేట్ స్థాయి వసతుల కోసం వినతులు...

విద్యార్థుల కోసం మరింత తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీటి వసతి, ఆట మైదానం, అవసరమైన ఫర్నిచర్ లాంటి మౌలిక వసతుల కొరత తీవ్రంగా ఉంది. “ఇందుర్తి పాఠశాలను కార్పొరేట్ పాఠశాలకు దీటుగా తీర్చిదిద్దాలి. ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో నమ్మకం పెరుగుతోంది. పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా చూడాలి,” అని గ్రామ యువతలోని తోకల మహేందర్ యాదవ్, పూసల తిరుపతి, గోపాగోని గణేష్ గౌడ్, తిప్పని శ్రీకాంత్ గౌడ్, దొడ్డే సతీష్, దామెర రాజు, తిప్పరపు కృష్ణ, పోతుగంటి కళ్యాణ్ తదితరులు కోరుతున్నారు.

### అధికారుల తక్షణ స్పందన అవసరం...

ఈ పరిణామాల నేపథ్యంలో విద్యాశాఖ అధికారులు, మండల స్థాయి బాధ్యత వహించే అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలి. ఒక చిన్నారి కూడా ప్రమాదంలో పడకూడదన్న దృష్టితో, భద్రతా ఏర్పాట్లు, మౌలిక వసతుల కల్పన దిశగా వేగంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పాఠశాలల పట్ల ప్రజల్లో భరోసా పెరిగేందుకు ఇది కీలక అవకాశమని విద్యాభిమానులు అభిప్రాయపడుతున్నారు.






# టీటీడీలో ఇతర మతస్తులపై బండి సంజయ్ వివాదాస్పద వ్యాఖ్యలు

- ఇతర మతాలవారు ఎందుకు ఉద్యోగాలు చేస్తున్నారు..
- వెంటనే వారిని తక్షణమే తొలగించాలి...
- కేంద్ర హోం వ్యవహారాల సహాయమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు....

**హైదరాబాద్ (ఆకాంక్ష న్యూస్):** తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)లో పనిచేస్తున్న ఇతర మతస్థులపై కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారానికి దారి తీశాయి. ఇటీవల ఆయన మీడియాతో మాట్లాడుతూ టీటీడీలో వెయ్యి మందికి పైగా ఇతర మతాలకు చెందిన వ్యక్తులు ఉద్యోగాల్లో ఉన్నారని, హిందూ సనాతన ధర్మంపై విశ్వాసం లేని వారి కోసం ఇది సత్రం కాదని, అలాంటి వారిని ఉద్యోగాల నుంచి వెంటనే తొలగించాలంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.టీటీడీ ఒక హిందూ దేవస్థానం. హిందూ సంప్రదాయాలను కాపాడాల్సిన సంస్థ. స్వామి వారి పూజలు, కైంకర్యాలు నిర్వహించే చోట ఇతర మతాలవారు ఉండటం బాధాకరం. స్వామి వారి మీద విశ్వాసం లేని వారు ఎలా అక్కడ పనిచేస్తారు? అలాంటి వారిని ఎందుకు నియమించారు? ఇప్పటికైనా టీటీడీ అధికారులూ, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వారిని ఉద్యోగాల నుంచి తొలగించాలి,” అని బండి సంజయ్ వ్యాఖ్యానించారు.ఈ వ్యాఖ్యలు హిందూ భావోద్వేగాలకు అనుకూలంగా ఉన్నా, భారత రాజ్యాంగంలో ఇచ్చిన మతస్వేచ్ఛ, ఉద్యోగ సమానత్వం వంటి నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్నాయని పలువురు రాజకీయ నాయకులు, మానవ హక్కుల సంఘాలు అభిప్రాయపడ్డాయి. టీటీడీ నియామకాలు ప్రభుత్వ నియంత్రణలో ఉండే సంస్థగా రూపొందిన నియమావళి ప్రకారం జరిగే విధంగా ఉండాలని వారు అంటున్నారు.విపక్ష పార్టీలు ఈ వ్యాఖ్యలపై మండిపడుతున్నాయి. టీటీడీ ఒక ప్రభుత్వ ఆధీనంలోని సంస్థగా, నియమిత నియమావళిని అనుసరించే సంస్థగా ఉండటం వల్ల మతపరమైన ప్రాతిపదికన ఉద్యోగాల తొలగింపు రాజ్యాంగ విరుద్ధమని అభిప్రాయపడుతున్నారు. అయితే టీటీడీ అధికారులు ఈ విషయంపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక స్పందన ఇవ్వలేదు. ఇక కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయంగానే కాదు, మత పరంగా కూడా పెద్ద చర్చకు దారి తీస్తున్నాయి.



# హైదరాబాద్‌లో ఉత్తరప్రదేశ్ ఇంటర్నేషనల్ ట్రేడ్ రోడ్‌షో




**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** ఉత్తరప్రదేశ్ ఇంటర్నేషనల్ ట్రేడ్ షో 2025 కోసం అవగాహన కల్పించేందుకు అంతర్జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న రోడ్‌షో కార్యక్రమాలలో భాగంగా రెండో ఎడిషన్‌ను హైదరాబాద్‌లోని %ఖీజజ×% ప్రాంగణంలో నిర్వహించారు.ఢిల్లీ తర్వాత రెండో రోడ్‌షోగా నిలిచిన ఈ కార్యక్రమంలో 150 మందికి పైగా పరిశ్రమల ప్రతినిధులు, ఎగుమతిదారులు, సోర్సింగ్ కన్సల్టెంట్లు, వ్యాపార సంఘాలు పాల్గొన్నారు. ఇది 2025 సెప్టెంబర్ 25 నుంచి 29 వరకు గ్రేటర్ నోయిడాలో జరగనున్న %ఖూ×ఖూ% 2025 షోకు మద్దతుగా, ఉత్తరప్రదేశ్ సామర్థ్యాన్ని దేశవ్యాప్తంగా పరిచయం చేయడమే లక్ష్యంగా సాగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాకేష్ సచన్, క్యాబినెట్ మంత్రి ు ఎంఎస్ఎంఈ, ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమలు, సిరికల్చర్, హ్యాండ్లూమ్ %డ% టెక్స్టైల్, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం హాజరయ్యారు.ఆయనతో పాటు రాజ్ కమల్ యాదవ్ , అదనపు కమిషనర్ ు పరిశ్రమలు, సురేష్ కుమార్ సింఘాల్, %ఖీజజ×% అధ్యక్షులు, ఆర్. రవికుమార్, %ఖీజజ×% సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మరియు సుదీప్ సర్కార్, %జజుూ%, ఇండియా ఎక్స్పోసిషన్ మార్ట్ లిమిటెడ్ (%×జుమీూ%) హాజరయ్యారు. రాకేష్ సచన్ మాట్లాడుతూ, “ఉత్తరప్రదేశ్ ప్రస్తుతం దేశ అభివృద్ధికి ఇంధనంగా మారింది. ఇది పరిశ్రమలు, %మీూవీజుం%, కళాకారులు, యువతకు ప్రపంచ వేదికను అందిస్తోంది. %ఖూ×ఖూ% ప్లాట్‌ఫామ్ ద్వారా %ూణఖూ% ఉత్పత్తులు, హ్యాండ్లూమ్, ఫుడ్ ప్రాసెసింగ్, %జు౦ం%, రిన్యూవబుల్ ఎనర్జీ వంటి రంగాలలో ఉన్న సామర్థ్యాన్ని ప్రదర్శిస్తున్నాం,” అన్నారు. రాజ్ కమల్ యాదవ్ మాట్లాడుతూ, “%ఖూ×ఖూ% 2025 భారతదేశంలో ఏ రాష్ట్రం నిర్వహించిన తొలి అంతర్జాతీయ ట్రేడ్ ఫెయిర్. గత ఏడాది ఈ వేదిక ద్వారా ?500%–?%600 కోట్లు విలువైన వ్యాపారం స్థానిక కళాకారులకు లభించింది. ఒక కళాకారుడికి ప్రముఖ సంస్థ తనిష్క్ నుంచి ఆర్డర్ రావడం ఇందుకు నిదర్శనం.”%ఖీజజ×% అధ్యక్షుడు సురేష్ కుమార్ సింఘాల్ మాట్లాడుతూ, %ఖూ% ప్రభుత్వం తీసుకుంటున్న ఉమ్మడి ప్రదర్శనల ద్వారా దేశవ్యాప్తంగా వ్యాపారవృద్ధికి సహకారం అందుతుందని తెలిపారు.

## వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** విద్యా ఉద్యోగ రాజకీయపరంగా వెనుకబడిన ఒడ్డరలను ఎస్టీ జాబితాలో చేర్చాలన్న ప్రదాన డిమాడ్ తో త్వరలో రాష్ట్రవ్యాప్త పర్యటన చేయాలని వడ్డెర సంఘం జాతీయ నేత వేముల వెంకటేష్ సంతాప సభలో హైదరాబాద్ లో జరిగింది. ఈ సమావేశం లో 33 జిల్లాలకు చెందిన వడ్డెర సంఘం ముఖ్య నాయకులు సమావేశం ఏకగ్రవంగా తీర్మానించింది. ఈ సమావేశం లో ఏడుకొండలు, పీట్ల శ్రీధర్, వేముల రామకృష్ణ, మొగిలి, వల్లెపు శివ, పిట్ల గోపాల్, లక్ష్మీకాంతయ్య, లోకనాథం, మారయ్య, వల్లెపు గణేష్ ,పల్లెకు, రమేష్, భవాని విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు



# ఉస్మానియా విశ్వవిద్యాలయం సమీపంలో తెలంగాణ అమరవీరుల స్థూపం నిర్మాణం చేయాలి

### ప్రభుత్వానికి తెలంగాణ ఉద్యమకారుల కమిటీ విజ్ఞప్తి....



హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) : ఉస్మానియా విశ్వవిద్యాలయం, ఇంగ్లీష్ ఫారన్ లాంగ్వేజ్ సమీపంలోని %ు%-జంక్షన్‌లో తెలంగాణ అమరవీరుల స్మారక చిహ్నం (అమరవీరుల స్థూపం) నిర్మాణం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం ప్రగతి భవన్ లో తెలంగాణ ఉద్యమకారుల కమిటీ చర్మెన్ బండి రమేష్ నేతృత్వం లో వినతి పత్రం సమర్పించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ తెలంగాణ ఆందోళనకు కేంద్ర బిందువుగా ఉన్నందున ఈ ప్రదేశం గొప్ప చారిత్రాత్మక ప్రాముఖ్యతను కలిగి ఉంది. %ుజీూజ% సమావేశాలు, విద్యార్థి ఉద్యమాలు మరియు అఖిలపక్ష నాయకులు మరియు పౌర సమాజ సమూహాలతో కూడిన సామూహిక సమావేశాలు వంటి మైలురాయి సంఘటనలు ఉస్మానియా విశ్వవిద్యాలయం, తార్నాక, లాలాపేట, మాణికేశ్వర్ నగర్, చిలకలగూడ, వార్సిగూడ, బౌద్ధ నగర్, అడ్డగుట్ట మరియు పరిసర ప్రాంతం అంబర్‌పేట్, ఉప్పల్, మల్కాజ్‌గిరి. సికింద్రాబాద్ వివాదం శాంతినగర్ మరియు ముషీరాబాద్ వంటి ప్రాంతాలలో జరిగిన విశ్వయాన్ని %వవ% సందర్భంగా గుర్తు చేసారు. %జుఖీూఖ% సమీపంలోని %ు%-జంక్షన్‌లోఈ స్మారక చిహ్నం తెలంగాణ కోసం ప్రాణాలను అర్పించిన వారిని గౌరవిస్తుంది మరియు గర్వం, త్యాగం మరియు ప్రేరణకు శాశ్వత చిహ్నంగా పనిచేస్తుంది. ఇట్టి విషయమై ఇప్పటికే రెండు వినతి పత్రాలు సమర్పాయించినట్లు తిలిపారు. మరింత ఆలస్యం చేయకుండా నిర్మాణ పనులను ఆమోదించడానికి మరియు ప్రారంభించడానికి మీరు వెంటనే జోక్యం చేసుకోవాలని ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేసారు.

# ఇంటర్నెట్లో రికార్డు సృష్టించిన జపాన్



### ఒక సెకనులో నెట్‌ఫ్లిక్స్ మొత్తం డౌన్‌లోడ్ చేసుకోవచ్చు...

న్యూఢిల్లీ(ఆకాంక్ష న్యూస్) : జపాన్‌లో ఇప్పుడు ఇంటర్నెట్ రికార్డు సృష్టించింది. ఫాస్టెస్ట్ ఇంటర్నెట్‌ను ఆ దేశం రూపొందించింది. ఒక సెకనుకు 1.02 పెటాబిట్స్ వేగంతో పనిచేసే ఇంటర్నెట్ సేవల్ని కనుగొన్నారు. ఆ వేగంతో కేవలం సెకనులోనే నెట్‌ఫ్లిక్స్ లైబ్రరీలో ఉన్న వీడియోలను డౌన్‌లోడ్ చేయవచ్చు అని పరిశోధకులు చెబుతున్నారు. భారత్‌తో పోలిస్తే జపాన్‌లో బ్రౌజింగ్, డౌన్‌లోడింగ్ స్పీడ్ 16 మిలియన్ల సార్లు ఎక్కువ అని తెలిసింది. ఇండియాలో సగటు ఇంటర్నెట్ స్పీడ్ 63.55 ఎంబీపీఎస్. నేషనల్ ఇన్స్‌టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్స్ టెక్నాలజీ ప్రకారం అమెరికాలో ఇంటర్నెట్ మూడు రెట్లు అదిక వేగంతో పనిచేస్తుంది. జపాన్ ఎన్ఐసీటీతో కలిసి పనిచేస్తున్న ఫోటోనిక్ నెట్వర్క్ ల్యాబ్ టీమ్‌తో పాటు సుమితోమా ఎలక్ట్రిక్, యురోపియన్ పార్ట్నర్స్ కొత్త తరహా టెక్నాలజీని రూపొందించారు. ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన నెట్వర్క్‌గా భావిస్తున్నారు. సుమారు 1808 కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్ష్యానికి డేటాను కేవలం సెకనులో పంపిస్తున్నారు. 19 కోర్స్ ఉన్న స్పెషల్ ఆప్టిక్ కేబుల్ ద్వారా ఈ ప్రక్రియ పూర్తి అవుతుంది. కొత్త ఇంటర్నెట్ స్పీడ్‌తో జపాన్‌లో .. ఇంగ్లీష్ వికీపిడియాను 10వేల సార్లు కేవలం ఒక్క సెకనులోనే డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇంగ్లీష్ వికీపిడియాసుమారు 100 జీబీ స్పేస్ వాడుతుంది. కావాలనుకుంటే 8కే వీడియోలను కేవలం సెకనులో మాత్రమే డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇంటర్నెట్ కోసం వాడే ఆప్టికల్ ఫైబర్ కేబుల్‌ను సుమిటోమో ఎలక్ట్రిక్ సంస్థ డిజైన్ చేసింది. ఎన్ఐసీటీ దానికి కావాల్ఇసన ట్రాన్స్‌మిషన్ సిస్టమ్‌ఱు నిర్మించింది. ప్రతి 86.1 కిలోమీటరు దూరానికి ట్రాన్స్‌మిటర్లు, సిరీవర్లు, 19 లూపింగ్ సర్క్యూట్‌లను ఎన్ఐసీటీ పరిశోధకులు వాడారు. ఈ లూప్స్ ద్వారా సిగ్నల్స్ 21 సార్లు పాస్ అయ్యాయి. మొత్తం 1808 కిలోమీ దూరాన్ని .. రికార్డు బ్రేకింగ్ స్పీడ్‌తో 180 డేటా స్ట్రీమ్స్ తీసుకెళ్లినట్లు గుర్తించారు.

# నేతలు 75 ఏళ్లకు రిటైర్ అవ్వాలి

- ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కీలక వ్యాఖ్యలు...
- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశించే ఆయన ఈ వ్యాఖ్యలు చేశారంటూ తీవ్రంగా చర్చ...





న్యూఢిల్లీ (ఆకాంక్ష న్యూస్) : ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కీలక వ్యాఖ్యలు చేశారు. నేతలు 75 ఏళ్లకు రిటైర్ అవ్వాలని పేర్కొన్నారు. 'మీకు 75 ఏళ్లు వస్తే.. ఇక ఆగిపోయి ఇతరులకు అవకాశం ఇవ్వాలి' అని వ్యాఖ్యానించారు. నాగ్‌పూర్‌లో జరిగిన ఓ పుస్తకావిష్కరణలో ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ని ఉద్దేశించే ఆయన ఈ వ్యాఖ్యలు చేశారంటూ తీవ్రంగా చర్చ నడుస్తోంది. నాగ్‌పూర్‌లో దివంగత ఆర్ఎస్ఎస్ సిద్ధాంతకర్త మోరోపంత్ పింగ్లీకి అంకితం చేసిన పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మోహన్ భగవత్ ఈ సందర్భంగా మాట్లాడారు. గతంలో మోరోపంత్ పింగ్లీ మాటలను గుర్తు చేసుకున్నారు. '75 ఏళ్లు నిండిన తర్వాత మీకు శాలువాతో సత్కారం లభిస్తే దాని అర్థం మీరు ఇక ఆగిపోవాలని. పక్కకు తప్పుకుని ఇతరులకు అవకాశం ఇవ్వాలి' అంటూ గతంలో ఓ సారి మోరోపంత్ పింగ్లీ చేసిన వ్యాఖ్యలను మోహన్ భగవత్ ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఈ ఏడాది సెప్టెంబర్‌లో ప్రధాని మోదీకి 75 ఏళ్లు పూర్తి కానున్నాయి. ఈ సందర్భంగా ప్రధాని మోదీని ఉద్దేశించే మోహన్ భగవత్ ఈ వ్యాఖ్యలు చేశారంటూ ప్రతిపక్ష పార్టీల నేతలు మాట్లాడుకుంటున్నారు. మోహన్ భగవత్ వ్యాఖ్యలపై శివసేన (యుబిటి) ఎంపీ సంజయ్ రౌత్ మాట్లాడుతూ.. 'ఎల్‌కే అడ్వాణీ, మురళీ మనోహర్ జోషీ, జస్వంత్ సింగ్ వంటి నాయకులను 75 ఏళ్లు దాటిన తర్వాత పదవీ విరమణ చేయమని ప్రధాని మోదీ బలవంతం చేశారు. ఇప్పుడు ఆయనకూ అదే నిబంధనను వర్తింపజేస్తారో లేదో చూడాలి' అంటూ సంజయ్ రౌత్ వ్యాఖ్యానించారు.

# పీసీ ఘోష్ కమిషన్‌ను తప్పుదోవ పట్టించేలా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) : కాళేశ్వరం మీద ఏర్పాటైన పీసీ ఘోష్ కమిషన్‌ను తప్పుదోవ పట్టించేలా వివరాలను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందనే అనుమానం మాకు ఉంది అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. పీసీ ఘోష్ కమిషన్‌కు అదనపు సమాచారం అందించిన అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. కమిషన్‌ను కలిసి అదనపు సమాచారం అందించాం. కమిషన్ నిన్న సమయం ఇచ్చారు. నిన్న కేసీఆర్‌కు వైద్య పరీక్షలు ఉన్న నేపథ్యంలో రాలేకపోతున్నాను అని కమిషన్‌ను రిక్వెస్ట్ చేయగా అంగీకరించారు. వారిచ్చిన సమయం ప్రకారం, ఈరోజు కమిషన్‌ను కలిసి మా వద్ద ఉన్న అదనపు సమాచారం అందించాం. మీడియాలో వస్తున్న తప్పుడు వార్తలను దృష్టిలో పెట్టుకొని మా వద్ద ఉన్నంత మేరకు కమిషన్‌కు స్పష్టమైన సమాచారం ఇచ్చామని హరీశ్‌రావు తెలిపారు. మేం ఇప్పుడు ప్రభుత్వంలో లేము. డాక్యుమెంట్స్ అన్ని ప్రభుత్వం వద్ద ఉంటాయి. సమాచారం కోసం చీఫ్ సెక్రెటరీ, జీఏడీ సెక్రెటరీ, ఇరిగేషన్ సెక్రెట్రరీ గారికి లేఖ రాశాను. ఆ రోజుల్లో తీసుకున్న క్యాబినెట్ నిర్ణయాలు, క్యాబినెట్ నోట్ వంటి సమాచారం కావాలని లేఖల రూపంలో అడిగాను. కాని వారి నుంచి స్పందన రావడం లేదు. మా వద్ద అందుబాటులో ఉన్న సమాచారం క్రోడీకరించి నోట్ రూపంలో ఇవ్వడం జరిగింది. మా సమాచారం అధారంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించి ఆరు సార్లు క్యాబినెట్ నిర్ణయాలు జరిగాయి. ఆరు సార్లు క్యాబినెట్ ఆమోదం పొందిన డాక్యుమెంట్లు కమిషన్‌కు అందించాం. అంతే కాదు మూడు సార్లు శాసన సభ ఆమోదం కూడా పొందింది. ఎప్పుడెప్పుడు జరిగాయి, జరిగిన చర్చ, ఇతర అంశాలను కమిషన్‌కు అందించాం. లెజిస్టేచర్ అప్రూవల్ క్యాబినెట్ కంటే కూడా ఉత్తమం అయినటువంటిది. ఆరు సార్లు క్యాబినెట్ అప్రూవల్ వివరాలను, మూడు సార్లు అసెంబ్లీ ఆమోదం, చర్చ వివరాలను కమిషన్‌కు డాక్యుమెంట్లతో సహా అందించామని హరీశ్‌రావు తెలిపారు. కమిషన్ ఆన్ గోయింగ్ కనుక ఆ వివరాలు బయట పెట్టలేను. సందర్భం వచ్చినప్పుడు పూర్తిగా ఆ వివరాలు బయట పెడతాం. ఇంతకు మించిన వివరాలు ఉన్నాయి, కానీ ప్రభుత్వం మాకు అడిగినా ఇవ్వడం లేదు. కమిషన్‌కు అందించిన సమాచారం మాకు ఇవ్వాలని అడిగితే ప్రభుత్వం ఇవ్వడం లేదు. పారదర్శకంగా ఉండాలనుకుంటే మాకు ఆ వివరాలు ఎందుకు ఇవ్వడం లేదు. కమిషన్‌ను తప్పుదోవ పట్టించేలా వివరాలను ఈ ప్రభుత్వం అందిస్తుందనే అనుమానం మాకు ఉంది అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా ఆమోదించిన హైకమాండ్...



హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) : గోషామహల్ నియోజకవర్గం నుంచి బీజేపీ ఎమ్మెల్యేగా ఉన్న రాజాసింగ్ రాజీనామాను బీజేపీ హైకమాండ్ అధికారికంగా ఆమోదించింది. తెలంగాణ బీజేపీలో జరుగుతున్న పరిణామాలకు నిరసనగా రాజాసింగ్ ఇటీవల తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. తెలంగాణ బీజేపీ అధ్యక్ష ఎన్నికల తీరుపై అసంతృప్తితో బహిరంగ విమర్శలు చేసిన రాజాసింగ్, రాష్ట్ర అధ్యక్ష పదవికి పోటీ చేయడాన్ని అడ్డుకున్నారని ఆరోపిస్తూ పార్టీకి రాజీనామా లేఖను పంపించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి సమర్పించిన ఆ లేఖను హైకమాండ్‌కు పంపడంతో, జూలై 11న బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ అధికారికంగా రాజీనామా ఆమోదించారని ప్రకటించారు. గత కొంతకాలంగా పార్టీ వ్యతిరేక వ్యాఖ్యలు చేస్తూ, పరోక్షంగా నాయకత్వంపై విమర్శలు చేసిన రాజాసింగ్‌పై పార్టీ అసహనం వ్యక్తమైంది. రామచంద్రరావును బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నిక చేయడాన్ని వ్యతిరేకిస్తూ రాజాసింగ్ తీసుకున్న నిర్ణయాన్ని హైకమాండ్ గౌరవించింది. పార్టీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా వ్యవహరించిన రాజాసింగ్ చర్యలను పరిగణనలోకి తీసుకొని రాజీనామాను ఆమోదించినట్లు బీజేపీ ప్రకటించింది.

# బెట్టింగ్ యాప్‌లను ప్రోత్సహిస్తున్న సెలబ్రిటీలపై సజ్జనార్ ఆగ్రహం...



హైదరాబాద్ (ఆకాంక్ష న్యూస్): బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తూ యువతను గందరగోళానికి గురిచేస్తున్న కొంతమంది సినీ ప్రముఖులు, క్రీడా ప్రముఖులపై మాజీ పోలీస్ అధికారి సజ్జనార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో ఈ యాప్‌లను ప్రమోట్ చేయడం వల్ల యువత బంగారు భవిష్యత్తు నాశనమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మీరు ప్రమోట్ చేసిన ఈ బెట్టింగ్ యాప్‌లు ఇప్పుడు పక్కా మత్తులాంటివిగా మారిపోయాయి. మోజులో పడిన యువత కుటుంబాల నుంచీ, సమాజం నుంచీ విరహించిపోతున్నారు. తల్లిదండ్రులపై హింసాకాండలకు దిగుతున్నారు. కొందరు మానసికంగా, ఆర్థికంగా పూర్తిగా క్షీణిస్తున్నారు," అని సజ్జనార్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికే బెట్టింగ్‌పై నిషేధం విధించినప్పటికీ, కొందరు ప్రముఖులు తగిన బాధ్యత లేకుండా అవి చట్టబద్ధమైనవి అన్నట్లు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. "బెట్టింగ్ యాప్‌ల కోసం యువత బ్యాంక్ లోన్లు తీసుకుంటున్నారు. ఇంట్లో పింఛన్ డబ్బులు దోచుకుంటున్నారు. చివరికి నేరాలకు పాల్పడుతున్నారు. ఈ బెట్టింగ్ భూతాన్ని ప్రోత్సహించిన మీరు దీనికి ప్రధాన కారణాలు కాదా?" అంటూ ఆయన ప్రశ్నించారు. అంతేకాదు, యువతను చిత్తశుద్ధితో గమనించే బాధ్యత సాంఘికంగా ప్రముఖులకు ఉందని, కానీ వారు కొన్ని వేల కోట్ల కోసం ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు. ఇటువంటి యాప్‌ల ప్రచారాన్ని తక్షణమే ఆపాలని, సంబంధిత అధికారాలు చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సజ్జనార్ డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో బెట్టింగ్ యాప్‌లపై కొత్తగా చర్చ మొదలవుతుండగా, సెలబ్రిటీల ప్రమోషన్లపై ప్రభుత్వ తీరేంటన్నది ఆసక్తికరంగా మారింది.

# నృసింహుని సన్నిధిలో మోత్కుపల్లి జన్మదిన వేడుకలు...

### మోత్కుపల్లినీ కలిసి శుభాకాంక్షలు తెలిపిన గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



యాదగిరిగుట్ట(ఆకాంక్ష న్యూస్) : రాజకీయ దురంధరుడుమాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు పుట్టినరోజు వేడుకలు శుక్రవారం యాదగిరిగుట్ట లో ఘనంగా జరిగాయి. ఆలేరు నియోజకవర్గంలోని పలువురు నాయకులు, అభిమానులు భారీ సంఖ్యలో తరలి వచ్చి ఆయనను కలిసి శుభాకాంక్షలతో ముంచెత్తారు. తన పుట్టినరోజు%అ% సందర్భంగా యాదగిరిగుట్టలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. తొలుత కుటుంబ సమేతంగా గర్భగుడిలో శ్రీ స్వామి మూలవర్యులకు నమస్కరించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేదాశీర్వచనం మండపంలో దేవస్థానం పక్షాన ఏ ఈ ఓ గజవెల్లి రమేష్ బాబు మోత్కుపల్లికి శ్రీ స్వామివారి ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కొండ దిగువన అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఆలేరు మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతమహేందర్ రెడ్డి కూడా ఆయన ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మోత్కుపల్లి వెంట ముకుంద రెడ్డి , దడిగే ఇస్తారి, పల్లెపాటి బాలయ్య , కసావు శ్రీనివాస్, ఆరె శ్రీను, మచ్చ నరసింహ, అనంతుల నరసింహారెడ్డి, మిట్ట వెంకటయ్య ఉన్నారు. ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

# కాకినాడ మెడికల్ కాలేజీ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆగ్రహం




అమరావతి(ఆకాంక్ష న్యూస్) : కాకినాడ మెడికల్ కాలేజీ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. లైంగిక వేధింపుల ఘటనపై బాబు నివేదిక కోరారు. ముఖ్యమంత్రికి ఆరోగ్యశాఖ అధికారులు నివేదిక అందించారు. కల్యాణ్ చక్రవర్తితో పాటు మరో ముగ్గురు కలిసి విద్యార్థినులను వేధించారని సిఎంకు అధికారులు చెప్పారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. కాకినాడలోని రంగరాయ వైద్యకళాశాలలో విద్యార్థినిలను సిబ్బంది లైంగికంగా వేధించారు. మైక్రోబయాలజీ, పాథాలజీ, బయో కెమిస్ట్రీ విభాగాల్లో పని చేసి సిబ్బంది తమతో అసభ్యంగా ప్రవర్తించారని విద్యార్థినులు ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. తాను పర్మినెంట్ ఉద్యోగినని, తనను ఎవరు ఏమీ చేయలని ల్యాబ్ సహాయకుడు విద్యార్థినులను బెదిరించారని, ల్యాబ్ అసిస్టెంట్లు విధులకు మద్యం తాగి వస్తున్నారని విద్యార్థినిలు కమిటీ ముందు వాపోయారు.

# నిర్వాసితులను పునరావాస కాలనీలకు తరలించాలి

- ఎంపీ పుట్టా మహేష్ కుమార్.
- మరింత పెరుగుతున్న గోదావరి నీటిమట్టం....
- అధికారులను అప్రమత్తం చేసిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్..
- ఎప్పటికప్పుడు పరిస్థితిని ఫోన్లో జిల్లా యంత్రాంగంతో సమీక్షిస్తున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్..



**ఏలూరు, ఆకాంక్ష :** గోదావరి ఎగువన మహారాష్ట్ర, తెలంగాణ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలతో క్రమంగా పెరుగుతున్న వరద ఉధృతి నేపథ్యంలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అధికారులను అప్రమత్తం చేశారు. గోదావరి నదికి నీటిమట్టం మరింత పెరుగుతున్న నేపథ్యంలో నిర్వాసితుల పునరావాస కేంద్రాలకు తరలించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆదేశించారు. గోదావరి పరీవాహక ప్రాంతాల్లో వరద ఉధృతి పెరుగుతున్న దృష్ట్యా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఎప్పటికప్పుడు పరిస్థితిని ఫోన్లో మాట్లాడుతూ జిల్లా యంత్రాంగంతో సమీక్షిస్తున్నారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ఎంపీ సూచించారు. వరద ఉధృతి తగ్గేవరకు ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సూచించారు. నది పరివాహక ప్రాంతాల వైపు ప్రజలు ఎవరు వెళ్లకుండా నిరంతరం గస్తీ ఉండేలా ప్రత్యేకంగా సిబ్బందికి బాధ్యతలు అప్పగించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల కనీస అవసరాలు అయినా తాగునీరు, మందులు వంటివి అందుబాటులో ఉంచాలని ఎంపీ అధికారులకు సూచించారు. ముఖ్యంగా కుక్కునూరు, వేలేరుపాడు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ, అధికారుల సూచనలు పాటించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు.

# సాంకేతిక విద్యారంగంలో నిపుణులుగా ఎదగాలి:అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్




**చల్లపల్లి, ఆకాంక్ష:** విద్యార్థులు సాంకేతిక విద్యారంగంలో నిపుణులుగా ఎదగాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం చల్లపల్లిలోని విజయ క్రాంతి జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి.ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగిస్తూ ఇంటర్ విద్యార్థులు ప్రతిభతో పాటు కమ్యూనికేషన్స్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, ఎంపీపీ కోట విజయ రాధిక, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, సిఐ కే.ఈశ్వరరావు, ఎస్.వీ.ఎల్ క్రాంతి విద్యాసంస్థల చైర్మన్ దుట్టా ఉమామహేశ్వర రావు, కళాశాల ప్రిన్సిపాల్ దుట్టా శివప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద నిరోధక అవగాహన కార్యక్రమం నిర్వహించిన విఎంసి ఫైర్ ఆఫీసర్స్



**విజయవాడ, ఆకాంక్ష :** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు అగ్ని ప్రమాదాలను నిరోధించడానికి %వీ.+%.రోడ్ లో ఉన్న ఆర్.ఎస్.బ్రదర్స్, మర్కంటైల్ భవనం, మాన్యవర్ షాపింగ్ మాల్ ను ఆకస్మిక తనిఖీ చేసారు వి యం సి సిబ్బంది.ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన నిరోధక చర్యలు, అగ్ని ప్రమాద నిరోధక పరికరాలను ఉపయోగించు విధానము, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఎలా అర్పాలి, ఎటువంటి పరికరాలను ఉపయోగించాలి, ఫైర్ స్ప్రింక్లర్స్, స్మోక్ డిటెక్టర్స్, ఎక్కడెక్కడ అమర్చాలి, వాటి వలన స్మోక్ అలారం ఎలా వస్తుంది, అగ్ని ప్రమాదం జరగకుండా కాంప్లెక్స్ చుట్టూ ఫైర్ సేఫ్టీ మెజర్స్ ఏమేం ఉండాలి వంటి విషయాలపై వారికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మల్యాద్రి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు గుంటూరు నాయకుల సత్కారం



**అవనిగడ్డ, ఆకాంక్ష :** అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాదును ఉమ్మడి గుంటూరు జిల్లా నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. శుక్రవారం అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంలో చిలకలూరిపేట రాధా రంగా మిత్ర మండలి సీనియర్ నాయకులు అచ్చుకోల మురళి, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తూబాటి రాజ్యలక్ష్మి, జనసేన పార్టీ గుంటూరు నాయకులు నిశ్శంకరరావు వెంకట శ్రీనివాసరావు, తన్నీరు రవి దేవరాజు ఎమ్మెల్యేను కలిసి సత్కరించారు.

# కూటమి ఏడాది పాలనలో గ్రామాల్లో అభివృద్ధికి పెద్ద పీట
# గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ

### గుడ్లవల్లేరు మండలం వడ్లమన్నాడులో రూ.33 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభించిన నాయకులు
### వడ్లమన్నాడు పాల కేంద్రం నూతన కమిటీని అభినందించిన...ఎమ్మెల్యే రాము, కొనకల్ల,రావి
### గ్రామాల సమగ్ర అభ్యున్నతికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషి: కూటమినేతలు



**గుడ్లవల్లేరు,ఆకాంక్ష :** గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించి గ్రామాలను అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకల్ల నారాయణరావులు పేర్కొన్నారు. గ్రామాల సమగ్ర అభ్యున్నతి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారన్నారు.గుడ్లవల్లేరు మండలం వడ్లమన్నాడు గ్రామంలో రూ. 33 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డును గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకల్ల నారాయణరావు, శుక్రవారం ఉదయం ప్రారంభించారు. ముందుగా కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే రాము, కొనకల్ల, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ రావి వెంకటేశ్వరావు మరియు, కూటమినేతలకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.అనంతరం పాల కేంద్రం నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, నూతన అధ్యక్షుడు పుల్లేటి రాజా ప్రసాద్ మరియు కమిటీ సభ్యులను అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. గత ఐదేళ్లుగా గ్రామాలు అభివృద్ధికి మంజూరైన నిధులను కూడా అరాచక ప్రభుత్వం పక్కదారి పట్టించిదని, స్థానిక సంస్థలకు విలువలేకుండ చేసిందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అందించడంతోపాటుగా, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనలో భాగంగా పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు.ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ అభివృద్ధికి దూరమైన కృష్ణా జిల్లాలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. కృష్ణాజిల్లాలోని నాయకత్వం అంత ఏకతాటిపైకి వచ్చి, జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో అనేక సమస్యలను పరిష్కరించినట్లు కొనకల్ల నారాయణరావు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సాయిన పుష్పావతి , మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరి రవి, మండల టిడిపి నాయకులు పోలవరపు వెంకటరావు,సురగని ప్రసాద్,కొడాలి రామరాజు,కాగిత నరేంద్ర,నరఘని శ్రీనివాసరావు, బొల్లా అందాలు ,పామర్తి కన్య భాస్కరరావు,ఆకుల శివయ్య,దేవిశెట్టి రామకృష్ణ,%బా% ప్రసాద్ ,పాలేటి ఆంజనేయులు,సమ్మెట సాంబయ్య,దారా సత్యనారాయణ,ఈడే మోహన్,మన్యం నరసింహారావు, కంచర్ల ప్రకాష్, మద్దాల జోజిబాబు,నిమ్మగడ్డ సత్యసాయి,కంచర్ల సుధాకర్,సురగాని సూరిబాబు ,అబ్దుల్ సత్తార్,బెజవాడ రాంబాబు,చిట్టిబొమ్మ నరసింహారావు,సారథి వడ్లమన్నాడు నాయకులు పామర్తి సత్తిబాబు, పామర్తి సూరిబాబు, మోదుగమూడి కోటేశ్వరరావు, పండే శ్రీను, మెండ నాంచారయ్య, పెన్నేరు రమేష్, గరికపాటి రాంబాబు, గరికిపాటి వెంకటేశ్వరరావు, గరికపాటి నాగేశ్వరరావు, లక్ష్మయ్య, పుల్లేటి కిషోర్, కొనతం పెద్దిరాజులు, చింతయ్య, రాజబాబు, మండల సుబ్బారావు, తోట రమేష్, పాల కమిటీ మెంబర్స్ ప్రెసిడెంట్ పుల్లేటి రాజా ప్రసాద్ , మేనేజర్ తోట సత్యనారాయణ, సూపర్వైజర్ పెయ్యేటి బసవరాజ్ కుమార్, వేతన కార్యదర్శులు వేముల వీర కొండలరావు, టేస్టర్ %=ఎచీ% పవన్ సాయి, స్థానిక ప్రజలు, పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ప్రజలను చైతన్యవంతం చేయడంలో మీడియా పాత్ర ఎంతో కీలకం:జిల్లా కలెక్టర్





**మచిలీపట్నం, ఆకాంక్ష :** సమాజంలో మార్పు కోసం ప్రజలను అన్ని విధాలుగా చైతన్యవంతం చేయడంలో మీడియా పాత్ర ఎంతో కీలకం అని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. శుక్రవారం మచిలీపట్నం మండలం, వలందపాలెంలోని జీ కన్వెన్షన్ హాల్లో కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో వారి ఆధ్వర్యంలో వార్తలాప్ పేరుతో జర్నలిస్టులకు మీడియా కార్యశాల నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొనగా, ఆయనతో పాటు ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సివిల్ జడ్జి కెవి రామకృష్ణయ్య, హిందూ న్యాయ కళాశాల ప్రిన్సిపల్ వీ ఎఫ్ రాయలు, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షుడు బండి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నా, ప్రభుత్వ నిర్ణయాలు, పథకాల ఉద్దేశం ప్రజలకు చేరాలన్నా మీడియా ప్రముఖ పాత్ర పోషిస్తుందన్నారు. క్షేత్రస్థాయిలో మీడియా నుంచి వచ్చే అభిప్రాయం (ఫీడ్ బ్యాక్) ప్రభుత్వాలకు ఎంతో ఉపయోగపడుతుందని, దీని ద్వారా లోటుపాట్లను సరి చేసుకునేందుకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని తద్వారా ఇది ప్రజలకు పరోక్షకంగా సహాయం చేస్తుందన్నారు.అయితే ప్రభుత్వం చేసే మంచి పనులను సైతం ప్రజలకు తెలియచెప్పాల్సిన అవసరం కూడా ఎంతో ఉందని చెబుతూ, రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా జిల్లాలో 16 మంది అనాధ పిల్లలను వివిధ ప్రాంతాలలో తల్లిదండ్రులకు దత్తత ఇచ్చామని అది తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని ఈ సందర్భంగా తెలియజేశారు. కొత్త ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిన సందర్భంలో జిల్లాలో సాధించిన అభివృద్ధిని పుస్తక రూపంలో తీసుకొచ్చామని, ఆ సమాచారాన్ని మీడియాకు త్వరలోనే అందిస్తామని తెలిపారు.కేంద్ర ప్రభుత్వ పథకం పీఎం సూర్యఘర్ ఒక గొప్ప పథకం అని, దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా విస్తృత ప్రచారం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్ట్నర్షిప్ (పి 4) విధానంతో సమాజంలోని ఆర్థిక అసమానతలను తొలగించేందుకు, ధనిక కుటుంబాలు పేదవారిని దత్తత తీసుకుని వారి సంక్షేమ అభివృద్ధికి కృషి చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, దీనిపై ప్రచారం కల్పించి భాగస్వామ్యం కావాలని కోరారు. ప్రకృతి వ్యవసాయంలోని ప్రయోజనాలను రైతులకు తెలియచెప్పాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని, సామాజిక బాధ్యతగా తీసుకొని రైతులను చైతన్యవంతం చేసేలా విజయవంతమైన రైతుల విజయగాథలను ప్రచురించాలని సూచించారు. జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతనిస్తుందని, గత సంవత్సర కాలంలో మల్లవల్లి పారిశ్రామికవాడలో 377 పరిశ్రమల ఏర్పాటుకు భూ కేటాయింపులు చేశామని, ఇలాంటి అంశాలను కూడా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా ఉన్న జర్నలిజం, రాసే నిష్పక్షపాత వార్తల వల్ల సమాజంలో గొప్ప మార్పు తీసుకురావచ్చు అన్నారు. ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల పట్ల అవగాహన కల్పించాలని, ప్రజలను చైతన్యవంతం చేసే వార్తలను రాయాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సివిల్ జడ్జి కెవి రామకృష్ణయ్య మాట్లాడుతూ న్యాయ సేవాధికార సంస్థ ద్వారా బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఉచిత న్యాయ సేవలు అందిస్తున్న విధానాన్ని వివరిస్తూ, చట్టాలు, ఉచిత న్యాయ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.హిందూ న్యాయ కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ వివిధ మీడియా చట్టాలు, భావ ప్రకటనా స్వేచ్ఛ, రాజద్రోహం, పరువు నష్టం తదితర చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పిఐబి) కార్యకలాపాలు, అందిస్తున్న సేవలను ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఏడి రమేష్ చంద్ర పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. మీడియా అవసరాలు తీర్చడం, విలేకరుల సమావేశాలు, కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, విభాగాలు, నీతి అయోగ్, ఎన్నికల సంఘం మొదలైన సంస్థల కార్యక్రమాల ప్రచారం తదితర విధులను పిఐబి నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో డైరెక్టర్ పి రత్నాకర్, ప్రసార భారతి సీనియర్ కరస్పాండెంట్ కె నవీన్ కుమార్, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఎం వెంకటేశ్వర ప్రసాద్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

# దోమల నివారణకు ఫ్రైడే డ్రై డే కచ్చితంగా పాటించాలి



**విజయవాడ, ఆకాంక్ష :** దోమల వల్ల కలిగే వ్యాధుల నుండి నివారణ కొరకు ఫ్రైడే డ్రై డే నిర్వాహనతో ప్రజలకు అవగాహన కల్పించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. శుక్రవారం ఉదయం పుచ్చలపల్లి సుందరయ్య స్కూల్, సింగ్ నగర్ లో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలు దోమల బారిన పడకుండా ఉండేందుకు అవగాహన కల్పించారు.అందులో భాగంగా అక్కడ నివసిస్తున్న ప్రజల వారి ఇళ్లలో ఉన్న నీటి నిల్వలను శుభ్రం చేస్తూ ప్రతి ఫ్రైడే డ్రై డే నిర్వహించాలని, వారికి అవగాహన కల్పిస్తూ దోమలు పెరగకుండా యాంటీ లార్వా ఆపరేషన్లు నిర్వహించారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే పాటించడం వల్ల ప్రజలు దోమలను కచ్చితంగా, దోమ కాటు వల్ల అనారోగ్యం పాలవకుండా ఉండవచ్చని సిబ్బంది ప్రజలతో అవగాహన కల్పించారు.అంతేకాకుండా సైడ్ డ్రైన్లలో పూడికలు తీయడం, ఎమెల్ ఆయిల్స్ స్ప్రే చేయటం కలగట్ల వద్ద ఫాగింగ్ చేయడం వంటి ఆంటీ లార్వా ఆపరేషన్లు నిర్వహించి దోమలను నియంత్రించేందుకు చర్యలు తీసుకున్నారు అధికారులు.తదుపరి సింగ్ నగర్ అన్న క్యాంటీన్ ను పరిశీలించి, ప్రతిరోజు నోడల్ ఆఫీసర్లు కచ్చితంగా తమ తమ అన్న క్యాంటీన్లను పరిశీలించి ఎటువంటి లోపం లేకుండా మరమ్మతులు లేకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ చూసుకోవాలని అధికారులని ఆదేశించారు. అక్కడున్న ప్రజలతో మాట్లాడి అన్న క్యాంటీన్ లో ఉన్న వసతుల సంబంధిత అభిప్రాయాలని తెలుసుకున్నారు. ప్రజలు వసతులన్నీ బాగున్నాయని, వారికి ఎటువంటి ఇబ్బందులు లేవు అని కమిషనర్ కి తెలిపారు.ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కే ప్రభుదాస్, బయాలజిస్ట్ కామేశ్వరరావు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్ మలేరియా వర్కర్లు పాల్గొన్నారు.



# హైదరాబాద్‌లో నిర్వహించిన డాక్టర్ బివి పట్టాభిరామ్ జీవితోత్సవం

**గోదావరిఖనిలోని ప్రముఖ ఇంద్రజాలికులు పాల్గొన్న వేడుక**



**గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్):** ఇటీవల మరణించిన ప్రముఖ మానసిక నిపుణుడు, ఇంద్రజాలికుడు, ప్రసిద్ధ వ్యక్తిత్వ వికాస శిక్షకుడు డాక్టర్ బివి పట్టాభిరామ్ స్మరణార్థంగా "పట్టాభి జీవితోత్సవం" పేరిట శుక్రవారం హైదరాబాదులోని సత్యసాయి నిగమాగమంలో వేడుకగా సభ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని పలువురు ప్రముఖ ఇంద్రజాలికులు, శిక్షకులు, పట్టాభిరామ్ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సభలో ప్రత్యేక ఆకర్షణగా ఖమ్మం జిల్లాకి చెందిన ప్రముఖ ఇంద్రజాలికులు మేజిక్ రాజా, హరి పాల్గొన్నారు. వారు డాక్టర్ పట్టాభిరామ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఆయన సేవలను స్మరించుకున్నారు. అనంతరం పట్టాభిరామ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన మనో వైజ్ఞానిక ప్రసంగాలు, జీవిత దృక్పథాన్ని ప్రజలలో విస్తృతంగా వ్యాప్తి చేయడంలో ఆయన చేసిన కృషిని గుర్తుచేశారు. విద్యార్థులు, యువతలో నైపుణ్యాభివృద్ధికి పట్టాభిరామ్ చూపిన మార్గదర్శకతను కొనియాడారు. ఈ సందర్భంగా మేజిక్ రాజా మాట్లాడుతూ... డాక్టర్ పట్టాభిరామ్ ఇంద్రజాలాన్ని కేవలం వినోదంగా కాకుండా, ఒక శాస్త్రపరమైన విద్యగా తీర్చిదిద్దారు. ప్రజలలో మానసిక ధైర్యాన్ని పెంపొందించే విధంగా తన ప్రదర్శనలతో ఎన్నో జీవితాలను మలిచారు. ఆయన మృతి మనకందరికీ తీరని లోటు." అని భావోద్వేగంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాలకు చెందిన ఇతర ప్రముఖ ఇంద్రజాలికులు మల్లేశం, యతిరాజ్, ఎంఏ కరీం, పూర్ణచందర్, బాంబుల శీనన్న తదితరులు పాల్గొన్నారు. వారు కూడా తమ జ్ఞాపకాలను పంచుకుంటూ పట్టాభిరామ్ వ్యక్తిత్వ వికాసం, జీవన నైపుణ్యాలపై ఆయన చేసిన కృషిని ప్రస్తావించారు. సభ ముగింపులో అందరూ ఒక్కసారిగా నిలబడి మౌన ప్రార్థన నిర్వహించి, పట్టాభిరామ్ గారి స్మృతికి నివాళు లర్పించారు. సభ పూర్తిగా భావోద్వేగభరితంగా సాగింది.

# బీసీ డిక్లరేషన్‌పై గోదావరిఖనిలో ఘనంగా పాలాభిషేకం



**గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర బీసీ డిక్లరేషన్‌ను స్వాగతిస్తూ పెద్దఎత్తున నిర్వహించిన పాలాభిషేక కార్యక్రమం రామగుండం పట్టణంలో ఉత్సాహంగా సాగింది. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బీసీలకు విద్య, ఉపాధి, రాజకీయ, వ్యాపార రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర మంత్రివర్గం చారిత్రకంగా తీసుకున్న నిర్ణయాన్ని పురస్కరించుకుని ఈ వేడుక నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచుతూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ గట్ల రమేష్ అధ్యక్షత వహించగా, కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బొంతల రాజేష్ మాట్లాడుతూ, "తెలంగాణలో బీసీలకు న్యాయం జరిగేలా ఈ ప్రభుత్వం ముందడుగు వేసిందని, ప్రజాస్వామ్య విలువలతో రేవంత్ రెడ్డి నాయకత్వం కొనసాగుతోందని అన్నారు. నాయకులు పెండ్యాల మహేష్, గట్ల రమేష్ లు మాట్లాడుతూ %-% "ఈ చారిత్రక నిర్ణయం వల్ల లక్షలాది బీసీ కుటుంబాల్లో వెలుగు తెరుస్తుంది," అంటూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు కాల్వ లింగ స్వామి, మహంకాళి స్వామి, తిప్పారపు శ్రీనివాస్, ఎండీ ముస్తఫా, పాతపెల్లి ఎల్లయ్య, దీటి బాలరాజు, బొమ్మక రాజేష్, కొమ్ము వేణు, నజీమొద్దీన్, నాయిని ఓదెలు, కొప్పుల శంకర్, సింహాచలం, ధూళికట్ట సతీష్, గడ్డం శ్రీనివాస్, ఇండ్ల ఓదెలు, గౌస్, మోయిద్ సన్నీ, కొటం సతీష్, దొంతుల కిరణ్, డేవిడ్, మాదరవేన కిరణ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బీసీ సంఘాల ప్రతినిధులు, స్థానిక యువత పెద్ద సంఖ్యలో హాజరై డిక్లరేషన్‌ను సమర్థిస్తూ తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు.

# టిడిపి మైనారిటీ నేత ప్రెస్‌మీట్‌లో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం

**కోవూరు నియోజకవర్గంలో కలకలం పార్టీ పట్ల గళం విప్పిన ఇమామ్ బాషా ఆవేదన**

**"చావుతోనైనా గుర్తింపు కావాలి" – మీడియా సమావేశంలో విషపదార్థం సేవించిన టిడిపి నేత**

**కోవూరు నియోజకవర్గంలో టిడిపిలో ఇంటర్‌నల్ డిస్ట్రెస్ పార్టీ తీరుపై తీవ్ర ఆరోపణలు**

**ఎమ్మెల్యే స్పందించలేదన్న మనస్తాపంతో పార్టీ కార్యకర్త తీవ్ర నిర్ణయం**






**ఓనెల్లూరు(ఆకాంక్ష న్యూస్) :** నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గంలో ఈ రోజు ఉదయం జరిగిన విషాద ఘటన టిడిపిలో కలకలం రేపింది. తెలుగు దేశం పార్టీ (టిడిపి) నెల్లూరు జిల్లా మైనారిటీ విభాగ కార్యదర్శి ఇమామ్ బాషా పార్టీ కార్యకలాపాల్లో తన త్యాగాలకు తగిన గుర్తింపు లభించలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ మీడియా సమావేశం మధ్యలోనే పురుగుల మందు తాగిన ఘటన తీవ్ర ఉద్రిక్తత కలిగించింది. వివరాల్లోకి వెళ్తే, కోవూరు నియోజకవర్గంలోని విడవలూరు మండలం ముదివర్తిపాలెంకు చెందిన ఇమామ్ బాషా శుక్రవారం నాడు స్థానిక టిడిపి కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన భావోద్వేగంతో మాట్లాడుతూ, టిడిపి పార్టీలో గత ఎన్నో సంవత్సరాలుగా ఆర్థికంగా, శారీరకంగా తాను పెట్టిన కృషికి తగిన గుర్తింపు దక్కలేదని పేర్కొన్నారు. పార్టీ కోసం నా ఆస్తులు అమ్ముకున్నాను... నా పిల్లల భవిష్యత్తు కోసమే కూడే డబ్బులు కూడా ఖర్చు చేశాను. ఇంకా అప్పులు తీర్చేందుకు %జువీ×%లు కదుతున్నాను," అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో కూడా ఎవరూ ముందుకు రాకపోయినా, తాను మాత్రం పార్టీ పట్ల నిబద్ధత చూపానని గుర్తు చేశారు. ఇమామ్ బాషా ఆరోపణల ప్రకారం, కోవూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి ఎన్నికల సమయంలో తనతో కలిసి పనిచేశారని, కానీ విజయం తర్వాత తమలాంటి పాత కార్యకర్తలకు దక్కవలసిన గుర్తింపు లేదన్నారు. నియోజకవర్గంలో అక్రమ ఇసుక రవాణా వంటి అంశాలను అడ్డుకునే ప్రయత్నాలు చేశారని, కానీ తానే కేసుల బారిన పడ్డానని వాపోయారు. అంతేకాక, ఎమ్మెల్యేకు ఫోన్ చేసినా స్పందన రాకపోవడం తనను తీవ్ర మనోవేదనకు గురి చేసిందని చెప్పారు. చివరగా, తన చావుతోనైనా పార్టీ తనలాంటి కష్టపడి పనిచేసే కార్యకర్తలను గుర్తించే పరిస్థితి ఏర్పడుతుందేమోనని భావిస్తూ అక్కడే పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. అతనిని వెంటనే సహచరులు సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతానికి చికిత్స కొనసాగుతోంది. ఆసుపత్రి వర్గాల ప్రకారం ఇమామ్ బాషా పరిస్థితి విషమంగానే ఉన్నట్టు తెలుస్తోంది. ఈ ఘటనపై టిడిపి నేతలు ఇంకా స్పందించలేదు. జిల్లా రాజకీయ వర్గాల్లో ఈ ఘటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పార్టీ అగ్రనాయకత్వం దీనిపై ఎలా స్పందిస్తుందో చూడాల్సి ఉంది.

## కాకినాడలో రంగరాయ వైద్య కళాశాల విద్యార్థినులపై లైంగిక వేధింపులు: నలుగురు సస్పెండ్

**కాకినాడ(ఆకాంక్ష న్యూస్) :** రంగరాయ వైద్య కళాశాల విద్యార్థినులపై లైంగిక వేధింపులకు పాల్పడ్డ ఘటన కలకలం రేపింది. ఈ ఘటనకు సంబంధించి కళాశాల యాజమాన్యం తక్షణ చర్యలు తీసుకుంది. లైంగిక వేధింపుల ఘటనలో ప్రమేయం ఉన్న నలుగురిని సస్పెండ్ చేసింది. సస్పెండైనవారిలో ల్యాబ్ అటెండెంట్ కళ్యాణ్ చక్రవర్తి, ల్యాబ్ టెక్నీషియన్లు జిమ్మి, రాజు, గోపాలకృష్ణ, ప్రసాద్ ఉన్నారు. బాధిత విద్యార్థినుల ఫిర్యాదు మేరకు పోలీసులు నలుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఘటనపై విచారణ కొనసాగుతున్నట్టు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై విద్యార్థినుల సంఘాలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నాయి. బాధితులకు న్యాయం జరగాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నాయి.

## కర్ణాటక ప్రభుత్వం విద్యార్థులకు గుడ్ న్యూస్.

**ఎల్కేజి నుండి పియుసి వరకు ఉచిత బస్సు ప్రయాణం.....**



**బెంగళూరు(ఆకాంక్ష న్యూస్) :** కర్ణాటక ప్రభుత్వం విద్యార్థులకు గుడ్ న్యూస్ చెప్పింది. కర్ణాటక పబ్లిక్ స్కూల్స్ సహా ప్రభుత్వ పాఠశాలల్లో %ాఖ+% (లోయర్ కిండర్ గార్టెన్) నుండి %ూఖజ% (ప్రీ-యూనివర్శిటీ కోర్సు) వరకు చదువుతున్న విద్యార్థులకు ఉచిత బస్సు సర్వీసును ప్రకటించింది. శుక్రవారం ఉప ముఖ్యమంత్రి %ణ.ఖ%. శివకుమార్ ఉచిత బస్సుపై ప్రకటన చేశారు. మారుమూల, వెనుకబడిన ప్రాంతాల పిల్లలకు ప్రయాణ ఖర్చులను తగ్గించడం, పాఠశాల హాజరును పెంచడం లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ సేవ విద్యార్థులు విద్యను పొందడాన్ని సులభతరం చేయడమే కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో హాజరు, సమయపాలన, మొత్తం విద్యా పనితీరును మెరుగుపరుస్తుందని ప్రభుత్వం విశ్వసిస్తుందని చెప్పారు. ఈ మేరకు ఎక్స్ వేదిగా.. "ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది! ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కర్ణాటక ప్రభుత్వ పాఠశాలల్లో %ాఖ+% నుండి %ూఖజ% వరకు చదువుతున్న విద్యార్థులకు ఉచిత బస్సు సర్వీసును ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది" అని డిప్యూటీ సిఎం %ణ.ఖ%. శివకుమార్ చెప్పారు.

## భద్రాద్రి ఘటనపై బీజేపీ రామచంద్రా నోరు తెరవరేం? : కేటీఆర్




**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** ఆంధ్రప్రదేశ్‌లోని పురుషోత్తపట్నంలో ఉన్న భద్రాద్రి దేవస్థాన భూముల్లో జరుగుతున్న ఆక్రమణలను, పక్కా భవన నిర్మాణాలను అడ్డుకునేందుకు వెళ్లిన ఆలయ కార్యనిర్వహణ అధికారిణి (ఈవో)పైనా, 30 మంది సిబ్బందిపైనా ఆ గ్రామస్తులు మంగళవారం కర్రలతో దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. భద్రాద్రి ఆలయ ఈవోపై దాడి జరిగిన ఘటనపై బీజేపీ రాచమంద్రా నోరు తెరవరేం..? అని కేటీఆర్ ప్రశ్నించారు. రాములోరి భూములను ఆక్రమించుకుంటోంటే మాటైనా మాట్లాడరేం? మీ భాగస్వామి ప్రభుత్వం చెరలో ఉన్నాయని వదిలేస్తున్నారా? లేక ఈసారి మొత్తం భద్రాద్రినే గంపగుత్తగా వారి చేతిలో పెడదామనుకుంటున్నారా? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఓట్ల కోసమే చేసే మీ రామజపాలను, సీట్ల కోసమే వేసే మీ దొంగ నాటకాలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు. మోదీతో మాట్లాడతారో, మీ దోస్తు దగ్గర మోకరిల్లుతారో మీ ఇష్టం.. భద్రాద్రిని కాపాడండి.. ఆక్రమణల చెర నుంచి విడిపించండి అని కేటీఆర్ పేర్కొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డి అతి తెలివి ప్రదర్శిస్తూ.. ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు....



**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అతి తెలివి ప్రదర్శిస్తూ.. ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడుతున్నాడని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. సాగునీటి పంపిణీ విషయంలో రేవంత్ రెడ్డి పచ్చి అబద్దాలు మాట్లాడారని ధ్వజమెత్తారు. పీసీ ఘోష్ కమిషన్‌ను కలిసిన అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఉమ్మడి ఏపీలో 54 లక్షల ఎకరాలకు నీళు ఇచ్చినా అని రేవంత్ రెడ్డి అన్నాడు. రేవంత్ రెడ్డి పుట్టక ముందు ముత్తాత పుట్టక ముందు ఉన్న ఆయకట్టును కూడా కాంగ్రెస్‌లో కలుపుకున్నడు. 400 ఏండ్ల కింద కాకతీయ రెడ్డి రాజులు కట్టించిన చెరువులు కూడా కాంగ్రెస్ చేసిందా..? నిజాంలు కట్టిన ప్రాజెక్టులు కూడా అందులో కలుపుకున్నడు. ఎన్నో ప్రాజెక్టులు గోదావరి, కృష్ణా 1956 ముందు తెలంగాణ ప్రాంతంలో ఉన్నయి. 16 లక్షల ఎకరాలకు ఏపీ ఏర్పాటుకు ముందే నీటి పారుదల సౌకర్యం ఉంది. ఇది కూడా కలుపుకొని 54 లక్షల ఎకరాలకు ఇచ్చినా అని రేవంత్ రెడ్డి అంటున్నాడని హరీశ్‌రావు మండిపడ్డారు. 1956లో రాష్ట్ర బడ్జెట్ 19 కోట్లు, ఆనాటి వంద రూపాయలు ఈనాటి 10,434 రూపాయలకు సమానం. ఆనాటి రూపాయి నేడు 104 రూపాయలకు సమాధానం. బీఆర్ఎస్ హయాంలో 17 లక్షల ఎకరాలకు కొత్త ఆయకట్టు, 31 లక్షల ఎకరాలకు స్థిరీకరణ చేసాం. మొత్తం 48లక్షల ఎకరాలకు సాధించినం. ప్రజల్ని తప్పుదోవ పట్టించే అతి తెలివి ఉపయోగించి, పదేండ్లు కాంగ్రెస్ పాలించింది, ఇచ్చిన ఆయకట్టు కేవలం కొత్త, స్థిరీకరణ కలిపి ఆరు లక్షల ఎకరాలు మాత్రమే. మేము ఇచ్చింది 48 లక్షలు, పదేండ్ల కాంగ్రెస్ ఇచ్చింది ఆరు లక్షల ఎకరాలు మాత్రమే అని హరీశ్‌రావు తెలిపారు.

## నిర్మల్ జిల్లా అల్లంపల్లిలో ట్రాక్టర్ బోల్తా: డ్రైవర్ మృతి...

**నిర్మల్ జిల్లా(ఆకాంక్ష న్యూస్) :** నిర్మల్ జిల్లా కడెం మండలంలోని అల్లంపల్లి గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. శుక్రవారం గ్రామానికి చెందిన పేల్యారావ్ సింగ్ అనే వ్యక్తి కేజీ వీల్ ట్రాక్టర్ నడుపుతూ మృతిచెందాడు. స్థానికుల వివరాల ప్రకారం, పేల్యారావ్ సింగ్ అదే గ్రామానికి చెందిన ఓ రైతు పొలంలో కేజీవీల్ తో పని చేస్తున్న సమయంలో ట్రాక్టర్ అదుపుతప్పి బురదలో మునిగి బోల్తా పడింది. ఈ ఘటనలో ట్రాక్టర్ కింద చిక్కుకుని ఆయన అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న గ్రామస్థులు మృతదేహాన్ని బయటకు తీశారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించారు. పేల్యారావ్ సింగ్‌కు భార్యతో పాటు ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# పంట పొలం నుంచి తిరిగివస్తూ కాలువలో పడి రైతు దుర్మరణం....



**ఓదెల,పెద్దపల్లి (ఆకాంక్ష న్యూస్):** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం గుంపుల గ్రామంలో విషాద ఘటన చోటు చేసుకుంది. పొలం పనులు ముగించుకొని ఇంటి దిశగా సైకిల్ పై వస్తున్న రైతు, ప్రమాదవశాత్తు కాలువలో పడిపోయి మృతి చెందిన విషాదకర ఘటన గురువారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన దాసరి మురళి (50), తండ్రి రాజయ్య వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. మురళి గురువారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో పొలం పనులు ముగించుకుని సైకిల్‌పై ఇంటికి వస్తుండగా గుంపుల గ్రామ శివారులో ఉన్న కాలువలో ప్రమాదవశాత్తు కాలు జారి పడిపోయాడు. కాలువలో పడిన మురళిని అక్కడే చనిపోయినట్లు గుర్తించారు. ప్రమాదవార్త తెలిసిన వెంటనే గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. మృతునికి భార్య దాసరి మాధవి, ఇతర కుటుంబ సభ్యులు ఉన్నారు. ఆమె ఫిర్యాదు మేరకు పొత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. గ్రామస్థులు మురళి మృత్యుపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.

# వైయస్సార్సీపీ కార్యకర్తలకు మద్దతుగా అన్నా రాంబాబు పరామర్శ...




**ప్రకాశం జిల్లా(ఆకాంక్ష న్యూస్):** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గత నెల 11వ తేదీన ప్రకాశం జిల్లా పొదిలి పట్టణాన్ని సందర్శించిన నేపథ్యంలో, అక్కడ జరిగిన ఘటనలపై కొంతమంది వైయస్సార్సీపీ కార్యకర్తలపై పోలీసులు అక్రమంగా కేసులు నమోదు చేశారు. ఈ ఘటనల అనంతరం దర్శి సబ్ జైల్లో ఉన్న పార్టీ కార్యకర్తలను పరామర్శించేందుకు గిద్దలూరు మాజీ శాసనసభ్యుడు, మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు జైలు ప్రవేశించారు. కార్యకర్తలతో ముఖాముఖి మాట్లాడి, వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఆయన... "అక్రమ కేసులు పార్టీ కోసం పనిచేసిన వారిని వెనక్కి తిప్పలేవు. ధైర్యంగా ఉండాలి. పార్టీ మీతో ఉంది," అని హామీ ఇచ్చారు. కార్యకర్తలకు ధైర్యం నూరిపోసిన అన్నా, వారి కుటుంబాలకు అవసరమైన సాయం అందించేందుకు పార్టీ పక్షాన సహకారం అందిస్తామని తెలిపారు.

# అన్నమయ్య జిల్లా రాజంపేట వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

## ఇద్దరు అడ్వకేట్లు అక్కడికక్కడే మృతి మరో ఐదుగురికి తీవ్ర గాయలు



**అన్నమయ్య జిల్లా(ఆకాంక్ష న్యూస్) :** అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గంలోని చెన్నై-కడప జాతీయ రహదారిపై ఊటుకూరు వద్ద ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొన్న ఈ ఘటనలో ఇద్దరు అడ్వకేట్లు అక్కడికక్కడే మృతి చెందగా, ఐదుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్ని తిరుపతికి చెందిన సుబ్రహ్మణ్యం యాదవ్, పీలేరు ప్రాంతానికి చెందిన రాజగోపాల్‌గా పోలీసులు గుర్తించారు. గాయపడినవారిని చికిత్స నిమిత్తం రాజంపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి అతివేగమే కారణమై ఉండవచ్చని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు.

# కాయకల్ప అవార్డుకు ఎంపికైన కోరుట్ల ఏరియా ఆసుపత్రి...

**కోరుట్ల(ఆకాంక్ష న్యూస్) :** జాతీయ ఆరోగ్య మిషన్ మరియు రాష్ట్ర ప్రభుత్వ సంయుక్త ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఉత్తమ వైద్య సేవలు, శుచి, శుభ్రత ప్రమాణాల కోసం అందించే కాయకల్ప అవార్డు కు ఈసారి కోరుట్ల ప్రభుత్వ వంద పడకల ఏరియా ఆసుపత్రి ఎంపికైంది. 2024%-%25 సంవత్సరానికి గాను శుచి, శుభ్రత అంశాల్లో 86.92 శాతం స్కోరు సాధించి రాష్ట్రవ్యాప్తంగా 11వ స్థానంలో నిలిచింది. ఆసుపత్రిలోని పారిశుధ్యం, బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణ, రోగులకు, అటెండెంట్లకు అందిస్తున్న సదుపాయాలు, ఇన్ఫెక్షన్ నియంత్రణకు తీసుకున్న చర్యలు, సిబ్బంది పనితీరు, రికార్డుల నిర్వహణ వంటి అంశాల ఆధారంగా ఈ ఎంపిక జరిగిందని జాతీయ ఆరోగ్య మిషన్ బృందం పేర్కొంది. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీతరాణి హర్షం వ్యక్తం చేస్తూ, "ఇది కోరుట్ల ఆసుపత్రికి గర్వకారణమైందని, మెరుగైన వైద్యసేవలందించేందుకు ఈ గుర్తింపు మరింత ప్రోత్సాహాన్నిస్తోంది" అని తెలిపారు. కాయకల్ప అవార్డుతోపాటు రూ. లక్ష నగదు పారితోషికం, ప్రశంసాపత్రం ఆసుపత్రికి అందనుంది.

# వరంగల్ జిల్లా పనికిర గ్రామంలో ఇంట్లో దొంగతనం....

## మహిళను బెదిరించి రూ.2.32 లక్షల విలువైన బంగారు ఆభరణాల అపహరణ



**వరంగల్ జిల్లా(ఆకాంక్ష న్యూస్) :** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పనికిర గ్రామంలో శుక్రవారం ఉదయం దొంగతన ఘటన చోటు చేసుకుంది. స్థానికంగా నివసిస్తున్న బండారి నిరోషా ఇంట్లోకి గుర్తుతెలియని ఇద్దరు ఆగంతకులు చొరబడి దోపిడీకి పాల్పడ్డారు. మాస్కులు, హెల్మెట్లు ధరించిన దుండగులు ఉదయం 11:30 గంటల సమయంలో ఇంట్లోకి ప్రవేశించి మహిళ మెడపై కత్తి ఉంచి బెదిరించారు. అనంతరం బీరువా ఓపెన్ చేసి అందులో ఉన్న రూ. 2. 32 లక్షల విలువైన బంగారు ఆభరణాలు ౧ గోల్డ్ నెక్లెస్, రెండు ఉంగరాలు, కమ్మలు, మాటీలు ౧తోపాటు కొంత నగదు తీసుకెళ్లారు. ఈ ఘటనపై బాధితురాలు నిరోషా ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు నెక్కొండ ఎస్సై మహేందర్ తెలిపారు. సంఘటన స్థలాన్ని జోన్ డీసీపీ అంకిత్ కుమార్, సీఐ శ్రీనివాస్ పరిశీలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# అనంతపురం జిల్లాలో భూమి దౌర్జన్యానికి వ్యతిరేకంగా వాల్మీకి సేవాదళ్ పోరాటం

**అనంతపురం (ఆకాంక్ష న్యూస్):** పేద వాల్మీకి కుటుంబాలకు చెందిన భూములను దౌర్జన్యంగా ఆక్రమించేందుకు %జవతీఖఅఅ% వ్యక్తులు చేసిన ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని వాల్మీకి సేవాదళ్ ప్రకటించింది. శుక్రవారం వాల్మీకి సేవాదళ్ పార్లమెంట్ అధ్యక్షుడు బుల్లెట్ లింగమయ్య ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా లింగమయ్య మాట్లాడుతూ, తాడిపత్రి ప్రాంతానికి చెందిన కొల్లాయమ్మకు చెందిన 2 ఎకరాలు 80 సెంట్ల భూమి (సర్వే నంబర్లు 164%జ, 165జ%) గుత్తి-అనంతపురం హైవే రోడ్డులో ఉండగా, మాసినేని రామయ్య, అతని సోదరుడి కుమారుడు అమరేంద్ర గత ప్రభుత్వ హయాంలో ఆన్లైన్ ద్వారా



దౌర్జన్యంగా తమ పేరిట నమోదు చేసుకున్నారని ఆరోపించారు. రిజిస్టర్ ఒకరిపై ఉండగా, మరోవారు ఆన్లైన్‌లో ఎలా నమోదు చేసుకున్నారని ప్రశ్నించారు. ఆర్థిక బలం మరియు రాజకీయ ప్రభావాన్ని ఉపయోగించి వాల్మీకి వర్గానికి చెందిన పేదల భూములు ఆక్రమించుకోవడం అన్యాయమని అన్నారు. కొంతమంది మొదట డబ్బుల ఇస్తామని చెప్పి, తర్వాత భూమిని తమ పేరిట నమోదు చేసుకుంటున్న తీరును ఆయన తీవ్రంగా ఖండించారు. అనంతరం అసలైన భూస్వాములను బెదిరిస్తూ "మీకు ఇష్టం వచ్చిన వారితో చెప్పుకోండి" అన్నట్లు వారిని భయపెట్టే ప్రయత్నాలు చేశారన్నారు. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్, ఆర్డిఓ, ఎమ్మార్వోలు స్పందించి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కోర్టుల్లో కూడా స్పష్టమైన ఆధారాలు లేకపోయినా అధికారులను లంచాలతో మేనేజ్ చేసి, కోట్లు విలువ చేసే భూములను కాజేయాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. బాధితులకు న్యాయం జరగకపోతే రాష్ట్రవ్యాప్తంగా వాల్మీకి సంఘాలను ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమం ప్రారంభిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో వాల్మీకి సేవాదళ్ నాయకులు చిన్న, భార్గవ, నారాయణస్వామి, చంద్ర, భార్గవి లక్ష్మీదేవి, రామాంజినమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బెంగళూరు ఘరానా మోసగత్తె అరెస్టు

**బెంగళూరు(ఆకాంక్ష న్యూస్):** ఒంటి నిండా వజ్రాల నగలు, చేతి నిండా నోట్ల కట్టలు, తిరగడానికి ఖరీదైన కార్లు, ఉండటానికి భవ్య నివాసం%౫ా% ఈమెను చూస్తే ఏ నాయకురాలా, వ్యాపారవేత్తా అని ఎవరికైనా సందేహం కలగాల్సిందే. కానీ ఈ మహా తర్జనభర్జన అంతా మోసాలకు ముస్తాబైన మాయా తెర మాత్రమే. బెంగళూరుకు చెందిన సవిత అనే 49 ఏళ్ల మహిళ సంపన్న మహిళలను లక్ష్యంగా చేసుకుని కోట్ల రూపాయలు కాజేసిన మోసాల కిలాడీగా వెలుగులోకి వచ్చింది. బాధితురాలైన కుసుమ అనే మహిళ ఫిర్యాదు నేపథ్యంలో ఆమె చీకటి %జుఎజూఅతీవ% నే పోలీస్‌లు ఛేదించారు.

### మాయా ప్రపంచంలో మోసాల పాఠశాల....

సవిత, కర్ణాటక రాజధాని బెంగళూరులో నివసించే ఓ మధ్యతరగతి మహిళగా కనిపించినా, ఆమె జీవితం అంతా మోసాలనే ఆధారంగా తయారైంది. పెట్టుబడుల పేరుతో మోసం చేయడమే ఆమెకు నైపుణ్యంగా మారింది. గతంలో ఒకసారి మోసానికి పాల్పడి అరెస్టయినప్పటికీ, బెయిల్‌పై విడుదలైన తర్వాత మళ్లీ అదే మార్గాన్ని ఎంచుకుంది. ఏరియా మార్చి, వ్యూహాలు మార్చి మళ్లీ మోసాల దారిన పయనమైంది.

### కిట్టీ పార్టీల్లో పరిచయాలు - పెట్టుబడుల పేరుతో మోసం....

సవిత ప్రాథమికంగా సంపన్న మహిళలతో పరిచయాలు పెంచుకోవడానికి కిట్టీ పార్టీలను వేదికగా ఉపయోగించుకుంది. చక్కని మాటలు, మెరుపు హావభావాలతో తమపై ప్రభావం చూపింది. అధిక లాభాల వాగ్దానాలతో లక్షల్లో పెట్టుబడులు పెట్టించగలిగింది. తక్కువ సమయంలో అధిక రాబడి వస్తుందని నమ్మించి మొత్తంగా 20 మందికిపైగా మహిళల నుంచి కోట్ల రూపాయలు వసూలు చేసింది.

### కుసుమ కథ - మోసానికి తార్కిక ఉదాహరణ....

బంగారం వ్యాపారంలో పెట్టుబడి పెడితే రెండు సంవత్సరాల్లో డబ్బు రెట్టింపు అవుతుందని సవిత 2023లో కుసుమ అనే మహిళకు వాగ్దానం చేసింది. కుసుమ తండ్రి దుబాయ్‌లో పని చేస్తుండటంతో అక్కడ బంగారం తక్కువ ధరకు లభిస్తుందని చెప్పి మొదట్లో రూ. 24 లక్షలు తీసుకుంది. ఆ తర్వాత టీవీ ప్రాజెక్టులో పెట్టుబడి పేరుతో మరో రూ. 10 లక్షలు, ఇంకా వివిధ అవసరాల పేరుతో మరో రూ. 61 లక్షలు ఇలా మొత్తం రూ. 95 లక్షలు కాజేసింది. చివరికి డబ్బులు అడిగితే ధర్మాధికారి కబురు %-% డబ్బులు లేవు, ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అంటూ సవిత ధైర్యంగా స్పందించింది.

### పోలీసుల జాలంలో మోసగత్తె...

కుసుమ బెంగళూరులోని బసవేశ్వరనగర్ పోలీస్ స్టేషన్‌లో ఈ నెల 8న ఫిర్యాదు చేయడంతో అసలు కథ వెలుగులోకి వచ్చింది. కేవలం సవితే కాదు, ఆమెతో పాటు సహకరించిన మరో ఆరుగురిపై కూడా కేసు నమోదైంది. పోలీసులు వారిని అరెస్టు చేశారు. ప్రాథమిక విచారణలో గతంలో కూడా మోసాలకు పాల్పడి జైలులోకి వెళ్లిన సవిత ఈ కేసులో స్టే తీసుకుందని, కొత్త కేసులకూ అదే ప్రయత్నం చేస్తోందని పోలీసులు తెలిపారు.

### సామాజిక ప్రభావం - నమ్మకంపై గాయం...

ఈ సంఘటన ఆధునిక సమాజంలో గల "వలసపోయే నమ్మకం" అనే భావనపై స్పష్టమైన ప్రశ్నలు వేసింది. డబ్బు, ధనం ఉన్నవారికి మాత్రమే మోసపోవడమా అనే ప్రశ్నలతో పాటు, మహిళల మధ్య స్నేహాన్ని వ్యాపారంగా మలచుకునే సంఘటనగా ఇది నిలిచిపోయింది. సంపన్నులు కూడా మోసపోవచ్చనే సందేశాన్ని ఈ సంఘటన ప్రజల్లోకి తీవ్రంగా చాటిచెప్పింది. పెట్టుబడులు పెట్టే ముందు పూర్తిగా పరిశీలించకపోతే ఎలాంటి ప్రమాదాలు ఎదురవుతాయో తెలియజేసే గుణపాఠంగా ఈ ఘటన నిలిచింది.

### సూత్రంగా చెప్పాలంటే....

మాయాజాలంతో ముంచిన సవిత లాంటి మోసగాళ్ల నుంచి అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం సమాజానికి తిరిగి గుర్తు చేస్తోంది. నమ్మకాన్ని ఓ ఆయుధంగా మలచుకున్న ఆమె చివరికి చట్టబద్ధంగా దోషిగా నిలబడింది. ధనవంతులే లక్ష్యంగా మోసాలకెదుగుతున్న సమాజంలో ఇటువంటి సంఘటనలపై గట్టి చట్టాలు, మేలైన అవగాహన అవసరమని నిపుణులు సూచిస్తున్నారు.

# బీజేపీ నుంచి ఖట్టర్ హిందువు ఔట్

పార్టీకి రాజాసింగ్ రాజీనామా చేయగా.. తాజాగా పార్టీ హైకమాండ్ ఆమోదం తెలపడంతో బంధం తెగిపోయింది. దీంతో దశాబ్ద కాలంగా తెలంగాణ బీజేపీలో తన వంతు పాత్ర పోషించిన రాజాసింగ్ .. ఇప్పుడు ఒంటరిగా పార్టీని వీడారు. ఒకానొక దశలో బీజేపీ అభ్యర్థులంతా ఓడిపోయిన సమయంలో ఎమ్మెల్యేగా గెలిచిన రాజాసింగ్.. పార్టీ పీకల్లోతు కష్టాల్లో ఉన్న సమయంలో అండగా నిలిచారు. ఓసారి పార్టీ నుంచి సస్పెండ్ చేసినా.. మళ్లీ తనకు ఉన్న పర్సనల్ ఇమేజ్ కారణంగా నిషేధం ఎత్తేసే పరిస్థితిని కల్పించి.. మళ్లీ పార్టీలో చేరారు. ఇక తాను పార్టీలో చేరినప్పటి నుంచి వరుసగా మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన రాజాసింగ్‌కు పార్టీలో అంతటి గౌరవం దక్కలేదనే వాదనలు సొంత పార్టీ శ్రేణుల్లోనే నెలకొన్నాయి. తెలంగాణలో ఒక సాధారణ కార్పొరేటర్‌గా రాజకీయ ప్రస్థానం ప్రారంభించారు టి. రాజాసింగ్. అనతి కాలంలోనే సక్సెస్‌ఫుల్ నేతగా ఎదిగారు. తెలుగుదేశం పార్టీతో రాజకీయాల్లోకి వచ్చిన రాజాసింగ్.. 2009లో కార్పొరేటర్‌గా గెలిచారు. 2014 అసెంబ్లీ ఎన్నికలకు ముందు కమలం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అప్పటినుంచి వెనక్కి తిరిగి చూసుకోలేదు. 2014, 2018, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్ గోషామహల్ నియోజకవర్గం నుంచి వరుసగా గెలిచి.. హ్యాట్రిక్ విజయాలు నమోదు చేశారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 5 సీట్లను గెలుచుకోగా.. అందులో రాజాసింగ్ ఒకరు. ఇక 2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ రాష్ట్రవ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో పోటీ చేయగా.. ఘోర పరాభవం చవిచూసింది. గోషామహల్ నుంచి పోటీ చేసిన రాజాసింగ్ ఒక్కరే విజయం సాధించి.. కమలం పార్టీ తరఫున అసెంబ్లీలో అడుగుపెట్టారు. అలాంటి రాజాసింగ్ ఇప్పుడు పార్టీని వీడటంతో బీజేపీ కార్యకర్తలు, హిందుత్వ వాదులు జీర్ణించుకోలేకపోతున్నారు. తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. రాజాసింగ్ బీజేపీ నుంచి వెళ్లిపోవడం పార్టీకి తీరని నష్టమని పేర్కొంటున్నారు.

### బీజేపీ నుంచి సస్పెండ్, మళ్లీ ఆహ్వానం

2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి ఘోర అవమానం ఎదురైనా.. రాజాసింగ్ ఒంటరిగా గెలిచి.. కమలం పార్టీ పరువును కాపాడిన నేతగా నిలిచారు. అయితే, 2022లో ఇస్లాం మత పెద్ద మహమ్మద్ ప్రవక్తపై బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి నుపూర్ శర్మ.. చేసిన వ్యాఖ్యలు దేశంలోనే కాదు, అంతర్జాతీయంగా తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకున్నాయి. అయితే, నుపూర్ శర్మను బీజేపీ నుంచి సస్పెండ్ చేయగా.. ఆమె చేసిన వివాదాస్పద వ్యాఖ్యలకు మద్దతు ప్రకటించిన రాజాసింగ్.. ఆమెను సమర్థిస్తూ వీడియో విడుదల చేయడం తీవ్ర దుమారం రేపింది. ఈ క్రమంలోనే 2022 ఆగస్ట్ 23వ తేదీన రాజాసింగ్‌ను బీజేపీ సస్పెండ్ చేసింది. అనంతరం 2024 అక్టోబర్ 22న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని రోజుల ముందు సస్పెన్షన్ ఎత్తివేయడంతో రాజాసింగ్‌కు తిరిగి బీజేపీ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం దక్కింది. రాజాసింగ్‌ను పార్టీలోకి తీసుకున్నా.. అధిష్టానంతో గ్యాప్ మాత్రం కొనసాగుతూనే వచ్చింది. అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తెలంగాణకు వచ్చినా.. ఆ సభలకు రాజాసింగ్ హాజరు కాకపోవడం గమనార్హం.

### అధ్యక్ష పదవిపై ఆశలు

మరోవైపు.. శాసనసభా పక్ష నేతగా అవకాశం రాకపోవడంతో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి పదవి కోసం రాజాసింగ్ ప్రయత్నాలు చేశారు. కానీ, పార్టీ మరోసారి రాజాసింగ్‌కు మొండిచేయి చూపించింది. మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావును పార్టీ కొత్త అధ్యక్షుడిగా ప్రకటించింది. ఈ నిర్ణయంతో రాజాసింగ్ తీవ్రంగా కలత చెంది.. పార్టీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. జూన్ 30వ తేదీన పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన రాజాసింగ్.. తనను ఎమ్మెల్యేగా కూడా డిస్ క్వాలిఫై చేయాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి లేఖ రాసినట్లు వెల్లడించారు. ఎమ్మెల్యేగా కూడా తన రాజీనామా లేఖను స్పీకర్‌కు పంపించాలని విజ్ఞప్తి చేశారు.

### బీజేపీ చీఫ్‌కు సవాల్

బీజేపీ అధ్యక్ష పదవి రాకపోవడంతో రాజాసింగ్ తీవ్ర అసంతృప్తితో రాజీనామా చేస్తూ.. సంచలన ఆరోపణలు చేశారు. చాలా రోజుల తర్వాత బీజేపీ కార్యాలయానికి వెళ్లిన రాజాసింగ్.. రాంచందర్‌రావుకు పార్టీ పగ్గాలు అప్పగించడంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలిపారు. బీజేపీ అధ్యక్ష పదవికి నామినేషన్ వేయాలనుకున్నానని.. కానీ తన మద్దతుదారుల్ని బెదిరించారని.. నామినేషన్ వేయడానికి వస్తే.. వేయనివ్వలేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలని ఎంతో పోరాడామని.. కానీ పార్టీ అధికారంలోకి రాకూడదనే ఎక్కువ మంది కోరుకుంటున్నారని రాజాసింగ్ సంచలన ఆరోపనలు చేశారు. కొత్తగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన రాంచందర్ రావుకు రాజాసింగ్ సవాల్ విసిరారు. ఫాతిమా కాలేజీ కూల్చివేతపై పోరాడి.. ఆయన డమ్మీ కాదని నిరూపించుకోవాలని రాజాసింగ్ అన్నారు. బీజేపీ కోసం సర్వం ధారపోశాను. నేను, నా కుటుంబం ఉగ్రవాదుల టార్గెట్‌లో ఉన్నాం. పార్టీ కోసం ఏం చేసినా ఏం లాభం. అందుకే పార్టీకి లవ్ లెటర్ ఇచ్చి వెళ్తున్నా. మీకో దండం.. మీ పార్టీకో దండం. లక్షల మంది బీజేపీ కార్యకర్తల బాధను ప్రతిబింబించే రాజీనామా ఇది. బీజేపీకి రాజీనామా చేసినా.. హిందుత్వం కోసం పోరాడుతూనే ఉంటాను.



# డబ్బులు కొట్టు నచ్చినచోట ట్రాన్స్ఫర్ పెట్టుకో

## గ్రామ సచివాలయంలోని పశుసంవర్ధక శాఖ ఉద్యోగుల అక్రమ బదిలీలపై జాతీయ ఎస్టి కమిషన్ న్యూఢిల్లీ వారికి ఫిర్యాదు



రంపచోడవరం నియోజకవర్గం ఆకాంక్ష జులై 11 మండలశమవేసంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఏపీ గ్రామ సచివాలయాల్లో పని చేస్తున్న పశుసంవర్ధక శాఖ (వెటర్నరీ అసిస్టెంట్) ఉద్యోగుల బదిలీలు అక్రమ మార్గంలో నడుస్తున్నాయని. తక్షణమే ఈ బదిలీలను నిలిపివేసి కౌన్సిలింగ్ ద్వారా బదిలీలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని జాతీయ షెడ్యూల్ తెగల కమీషన్(ఎన్ సిఎస్ టి) న్యూఢిల్లీ వారికి, ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ విజయవాడ వారికి మరియు పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ విజయవాడ కి ఫిర్యాదు చేయడం జరిగిందని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను శుక్రవారం నాడు ప్రకటన ద్వార తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఏజెన్సీ లోని గ్రామ సచివాలయాల్లోని ఉద్యోగ నియామకాలన్నీ కూడా జీవో 97 ప్రకారం భర్తీ చేయబడినయని ఈ జీవో ప్రకారం ఉద్యోగ నియమ కాలుగాని, బదిలీలు గాని ఏజెన్సీ ప్రాంతాల్లో ముందుగా స్థానిక ఆదివాసుల తోటే 100% భర్తీ చేయాలని నిబంధనలు ఉన్నాయని కానీ అధికారులు వీటిని బేకాథర్ చేస్తూ కొంతమంది ఉద్యోగుల నుండి డబ్బులు తీసుకొని వారికి నచ్చిన చోట ప్లేస్మెంట్స్ కేటాయిస్తున్నారని, కొంతమంది ఉద్యోగులు డైరెక్ట్ గా రంపచోడవరం ఎమ్మెల్యే నుండి రికమండేషన్స్ తెచ్చుకొని ప్లేస్మెంట్స్ కోరుకుంటున్నారని ఇది పూర్తిగా చట్ట విరుద్ధమని ఇవి ఉద్యోగాల లేక సంత పాట ఎవరికి నచ్చినట్లుగా వారు బదిలీలు కోరుకోవటానికి అని ఆయన ప్రశ్నించారు. నిబంధనల ప్రకారం ముందుగా ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానిక ఆదివాసి ఉద్యోగులతోనే భర్తీ చేయాలని ఆ తర్వాత సీనియారిటీ ఆధారంగా మిగిలిన పోస్టులు భర్తీ చేయాలని అలా చేయకుండా అసలు కౌన్సిలింగ్ నిర్వహించకుండా డైరెక్ట్ గా బదిలీల లిస్టు విడుదల చేయటం సరికాదని, ఈ బదిలీల లిస్ట్ కూడా రోజుకో విధంగా మారుతుందని ఈ విషయంపై జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ డైరెక్టర్ పశుసంవర్ధక శాఖ వారు పునర్ ఆలోచన చేసి కౌన్సిలింగ్ ఏర్పాటు చేసి ముందుగా ఏజెన్సీ ప్రాంతంలో కౌన్సిలింగ్ ద్వార ఆదివాసి ఉద్యోగులకు అవకాశం కల్పించాలని ఆ తర్వాత సీనియార్టీ ఆధారంగా ర్యాంక్ కార్డును బట్టి బదిలీలు చేపట్టాలని ప్రస్తుతం విడుదల చేసిన బదిలీల ఉత్తర్వులను రద్దుచేసి కౌన్సిలింగ్ నిర్వహించాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే ఈ విషయంపై తమ సంఘం ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని అవసరమైతే న్యాయస్థానంలో న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. డబ్బులు తీసుకొని డబ్బులు ఇచ్చిన వాళ్ళకి నచ్చిన చోట్ల స్థాన చలనం కల్పిస్తే మిగిలిన ఉద్యోగులు నష్టపోతారని ఇది పూర్తిగా చట్ట వ్యతిరేక చర్యని, అలాగే ఏజెన్సీ నిబంధనలకు విరుద్ధమని అన్నారు. డబ్బులు ఇచ్చే వారి పైన డబ్బులు తీసుకునే వారి పైన కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా చట్టానికి విరుద్ధంగా రికమండేషన్ ఇవ్వటం రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే కూడా మానుకోవాలని వీలైతే కౌన్సిలింగ్ ద్వారా భర్తీ చేయాలని ఎమ్మెల్యే ఉత్తర్వులు జారీ చేయాలని ఆయన కోరారు.

# "మధ్యవర్తిత్వంపై అవగాహన ర్యాలీ నిర్వహించిన" రంపచోడవరం.మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ.

అల్లూరి జిల్లా, దేవీపట్నం మండలం ఆకాంక్ష జూలై. 11 అల్లూరి సీతారామరాజు జిల్లా,రంపచోడవరం నియోజకవర్గం, రంపచోడవరం జ్యుడీషియల్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు నుండి అంబేద్కర్ సెంటర్ మీదుగా రంపచోడవరం జ్యుడీషియల్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు వరకు మధ్యవర్తిత్వం యొక్క ప్రయోజనాలను పై అవగాహన ర్యాలీ నిర్వహించామని జె.ఎఫ్.సి మెజిస్ట్రేట్ ఎం.మురళీ గంగాధర రావు,తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ,డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ రాజమహేంద్రవరం. వారి ఆదేశాల మేరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది.అనంతరం కోర్టు ప్రాంగణం నందు మధ్యవర్తిత్వం యొక్క




ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.మధ్యవర్తిత్వం ద్వారానే సమస్యలు త్వరితగతిన సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం ఈనెల 10వ తేదీ నుంచి 16వ తేదీ వరకు మధ్యవర్తిత్వం యొక్క ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ప్యానల్ అడ్వకేట్స్ కు మరియు మండల న్యాయ సేవాధికార సంస్థ పారా లీగల్ వాలంటీర్లకు వ్యక్తం చేశారు.ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి జాతీయ న్యాయ సేవా లీగల్ సర్వీసెస్ అథారిటీ టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ నాగమల్లేశ్వర రావు,బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ ఆర్.భగవాన్, అడ్వకేట్ ఎం.వి.ఆర్.ప్రకాష్ అడ్వకేట్ వై. శ్రీనివాస్ ,అడ్వకేట్ ఏ.వి. సత్యనారాయణ ,అడ్వకేట్ గౌరీ శంకర్,అడ్వకేట్ జిలాని, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ రాజమహేంద్రవరం, మండల న్యాయ సేవాధికార సంస్థ, పారా లీగల్ వాలంటీర్లు: యలగాడ నాగేశ్వరరావు, తెల్లం శేఖర్,కారం రామన్న దొర, మరియు కోర్టు సిబ్బంది,పోలీసులు సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

# జీసీసీ అధికారుల నిర్లక్ష్యం: కాఫీ రైతులకు అందని రూ. 20 లక్షలు - నిరసనకు సిద్ధమవుతున్న రైతులు



అల్లూరి జిల్లా, ఆకాంక్ష జూలై 11: అల్లూరి సీతారామ జిల్లా, జీకే మండలంలోని జీకే వీధి పంచాయతీ కొత్తపల్లి గ్రామానికి చెందిన కాఫీ రైతులు జీసీసీ (గిరిజన సహకార సంస్థ) అధికారుల నిర్లక్ష్యం కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 6200 కేజీల సేంద్రీయ కాఫీ చెర్రీని విక్రయించినందుకు గానూ వారికి రావాల్సిన సుమారు రూ. 20 లక్షలకు పైబడి సొమ్ము మూడు నెలలు దాటినా నేటికీ వారి ఖాతాల్లో జమ కాలేదు. వాస్తవానికి ఈ డబ్బు 24 గంటల్లోపు రైతుల ఖాతాల్లో జమ కావాల్సి ఉంది.రైతులు పలుమార్లు జీసీసీ కార్యాలయానికి వెళ్లి తమ సమస్యను వివరించినా, అధికారులు "వేస్తాం, వేస్తాం" అంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో విసిగిపోయిన రైతులు జర్త కృష్ణకాంత్, గుట్ట రామారావు, భర్త అన్వేశ్వరి, గుట్ట మోతి, జర్త లక్ష్మి తదితరులు ఈ విషయమై జూన్ 27, 2025న పాడేరు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. వృథా అయిన ఎంక్వైరీ కలెక్టర్ స్పందించి, చింతపల్లి జీసీసీ డీఎంను ఎంక్వైరీ నిమిత్తం ఆదేశించారు. డీఎం జూన్ 30, 2025న రైతుల వద్దకు వచ్చి, వారు ఇచ్చిన సరుకు వాస్తవమా కాదా అని విచారించారు. రైతులు వాస్తవం చెప్పడంతో, రెండు మూడు రోజుల్లో వారి ఖాతాల్లో డబ్బు జమ చేస్తామని డీఎం హామీ ఇచ్చారు. అయితే, ఎంక్వైరీ చేసి పది రోజులు దాటినా నేటికీ తమ ఖాతాల్లో డబ్బులు జమ కాలేదని రైతులు వాపోతున్నారు. ఎంక్వైరీలో వాస్తవం రుజువైనప్పటికీ డబ్బులు చెల్లించకపోవడం జీసీసీ అధికారుల లోపమేనని తమకు అర్థమవుతుందని రైతులు పేర్కొన్నారు.ఈ విషయమై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి, తమకు రావాల్సిన డబ్బులను జీసీసీ అధికారుల ద్వారా తమ ఖాతాల్లో జమ చేయాలని రైతులు కోరుతున్నారు. అలాగే, ఈ నిర్లక్ష్య ధోరణికి కారణమైన ప్రభుత్వ సంస్థ అయిన జీసీసీ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా చూడాలని వారు అభ్యర్థించారు. లేనిపక్షంలో, జీసీసీ కార్యాలయం వద్ద తమ కుటుంబ సభ్యులతో కలిసి న్యాయం జరిగేంతవరకు కూర్చుంటామని రైతులు హెచ్చరించారు.

# జర్నలిస్టుల సమస్యలపై మంత్రికి వినతి



అల్లూరి జిల్లా/ఆకాంక్ష జూలై 11: అల్లూరి జిల్లా జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవా సంఘం అధ్యక్షుడు తాంగుల మహేశ్వరరావు, వివిధ జర్నలిస్టుల సంఘాల నాయకులతో గిరిజన మంత్రి గుమ్మడి సంధ్యారాణికు మర్యాదపూర్వకంగా కలిసి శుక్రవారం వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల కాలం నుండి పాత్రికేయ వృత్తిని నమ్ముకుని పనిచేస్తున్న ఆదివాసి జర్నలిస్టులందరికీ ఇల్లు స్థలాలు, అక్రిడేషన్, బస్సు పాస్, నూరు శాతం రాయితీ ఫీజులు, ఆరోగ్య భీమా, వంటి సౌకర్యాలు కల్పించాలన్నారు, జర్నలిస్టులందరికీ వర్తించే హక్కులు చట్టాలను పరిరక్షించేందుకు ఉన్న జీవోలను అమలు చేయాలన్నారు, గిరిజన ప్రాంతంలో ప్రతి మండల కేంద్రంలో జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కల్పించాలని ప్రభుత్వాలు చెబుతున్న నేటికీ అది అమలు కావడం లేదన్నారు, ఎన్ని కాలలో ప్రజలతోపాటు జర్నలిస్టులందరికీ పాలకొల్లు ఇస్తున్న హామీలు బుట్టదాకలవుతుందన్నారు, వృత్తిని నమ్ముకుని జర్నలిస్టుగా ఎన్నో సేవలు అందిస్తున్నారు, వారి ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు, సానుకూలంగా స్పందించిన గిరిజన మంత్రి గుమ్మడి సంధ్యారాణి జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం నా వంతు కృషి చేస్తానని ఆమె తెలిపారు.

# నల్లగొండ జిల్లా సింగారం గ్రామంలో కుటుంబ పోరులో మానవతా విలయం



నల్లగొండ జిల్లా(ఆకాంక్ష న్యూస్) : నల్లగొండ జిల్లా మునుగోడు మండలం సింగారం గ్రామంలో ఒక కుటుంబానికి చెందిన భూమిపై వివాదం మానవతా కోణాన్ని తాకింది. కోడి చంద్రయ్య అనే వృద్ధుడు తన ఇంటిని కూతురు అలివేలుకు గిఫ్ట్ డీడ్ చేశాడు. తన కొడుకు రాములు తల్లిదండ్రులను పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ, ఆర్డీఓ కార్యాలయంలో ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదుతో ఆర్డీఓ ఇచ్చిన ఆదేశం ప్రకారం ఇంటిని ఖాళీ చేయాలన్న ఉత్తర్వుతో రాములు కుటుంబంతో కలిసి మానసికంగా తల్లడిల్లిపోయాడు.28 సంవత్సరాలుగా ఇక్కడే నివసిస్తున్నాం. ఇప్పుడు పిల్లలతో పాటు బయటకు వెళ్లిపోవాలంటున్నారు. చిన్నపిల్లలు ఉన్నారని చెప్పినా, పోలీస్ స్టేషన్‌కు పదే పదే పిలిపించి ఒత్తిడి చేస్తున్నారు" అని రాములు కన్నీటితో వేదన వ్యక్తం చేశాడు.ఈ పరిణామాల నేపథ్యంలో రాములు కుటుంబం శుక్రవారం గ్రామ పంచాయతీ ఎదుట ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించింది. "ఇల్లు తండ్రి పేరిటే ఉంది. మానవతా దృష్టితో దీనిపై విచారించి న్యాయం చేయాలి" అని బాధిత కుటుంబం కోరుతోంది.ఇప్పటికే నల్లగొండ సివిల్ కోర్టును ఆశ్రయించిన రాములు, జిల్లా కలెక్టర్‌కి కూడా విజ్ఞప్తి చేశారు. బాధిత కుటుంబాన్ని రోడ్డున పడేసే విధంగా నిర్ణయం కాకుండా, వాస్తవాలు, మానవతా కోణం పరిశీలించి నిర్ణయం ఇవ్వాలని ఆయన అధికారులను వేడుకుంటున్నాడు.ఈ సంఘటన గ్రామంలో చర్చనీయాంశంగా మారింది.

# మందుపాతర పేలుడులో గాయాలైన వృద్ధుడు చికిత్స పొందుతూ మృతి...

ములుగు జిల్లా(ఆకాంక్ష న్యూస్) : ములుగు జిల్లా అటవీ ప్రాంతంలో ఇటీవల చోటుచేసుకున్న మందుపాతర పేలుడు మరో ప్రాణాన్ని బలితీసుకుంది. నక్సల్స్ ఉనికి అనుమానించే ప్రాంతంలో అమర్చిన మందుపాతర బలానికి గిరిజన వృద్ధుడు గాయపడిన ఘటన చివరకు మృతికి దారి తీసింది. వివరాల్లోకి వెళ్తే, ములుగు జిల్లా ముకునూరుపాలెం సమీపంలోని అడవిలో వెదురుబొంగులు కోసేందుకు వెళ్లిన వెంకటాపురం మండలానికి చెందిన గిరిజన వృద్ధుడు సోమం కామయ్య (65) ఈ నెల 4న పాత శత్రుత్వాలతో లేదా మావోయిస్టులదే అనే అనుమానాలు ఉన్న మందుపాతరపై పాదం వేసినట్లు తెలుస్తోంది. ఈ పేలుడు ప్రమాదంలో అతడి కాళ్లు తీవ్రంగా గాయపడగా, మొదట ములుగు జిల్లా ఆసుపత్రికి తరలించి అనంతరం పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు.ఆయన ఆరోగ్యం మెరుగవక, చివరకు శుక్రవారం చికిత్స పొందుతూ మృతి చెందారు. సోమం కామయ్య మృతి విషయం స్థానికంగా విషాదాన్ని మిగిల్చింది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు మృతుని మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ పేలుడు వెనుక ఉన్న కారణాలపై స్పష్టత కోసం నక్సలైట్ అనుసంధానం కోణంలోనూ విచారణ జరుగుతోందని అధికారులు తెలిపారు.ప్రాంతంలో అలాంటి పాత బాంబులు ఇంకా ఉండే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని, అటవీ ప్రాంతాల్లో జాగ్రత్తగా వ్యవహరించాలని పోలీసులు ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు.

# ఆదిలాబాద్ జిల్లా చింతలమానేపల్లిలో వాగులో గల్లంతైన యువకుడు



ఆదిలాబాద్ జిల్లా (ఆకాంక్ష న్యూస్) : చింతలమానేపల్లి మండలంలోని కేతిని గ్రామ సమీపంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన సేడ్మక సుమన్ (18) అనే యువకుడు వాగులో గల్లంతయ్యాడు.వివరాల్లోకి వెళ్తే... సుమన్ తన పశువులను మేత మేపేందుకు వాగు అవతల ఉన్న పొలాల్లోకి తీసుకెళ్లాడు. అయితే పశువులు పంటను తింటుండటంతో ముగ్గురు స్నేహితులతో కలిసి వాగు దాటి వాటిని అక్కడి నుంచి తరలించేందుకు ప్రయత్నించాడు. ఈ సమయంలో వాగులో నీటి ప్రవాహం అధికంగా ఉండటంతో సుమన్ నీటిలో మునిగి గల్లంతయ్యాడు. అతనితో పాటు ఉన్న ముగ్గురు యువకులు కష్టంగా ఒడ్డుకు చేరుకున్నారు. సుమన్‌ను కాపాడేందుకు ప్రయత్నించినప్పటికీ ప్రయత్నాలు విఫలమయ్యాయి. వెంటనే గ్రామస్తులకు సమాచారం అందించగా, వారు పోలీసులకు తెలియజేశారు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని గల్లంతైన యువకుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం స్థానికులు, రెవెన్యూ సిబ్బంది, పోలీసులు కలిసి వాగు పరిసరాల్లో గాలింపు కొనసాగిస్తున్నారు.

# మేకప్ స్టూడియో యజమానిపై బ్లాక్ మెయిల్, వేధింపులు....

హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) : హైదరాబాద్ బంజారాహిల్స్‌లో మేకప్ స్టూడియో యజమానురాలిపై బ్లాక్ మెయిల్ చేస్తూ డబ్బులు డిమాండ్ చేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది. బంజారాహిల్స్ రోడ్ నెం.14లో 'హెచ్‌కే హర్జిత్ కౌర్ హెయిర్ అండ్ మేకప్' స్టూడియో నిర్వహిస్తున్న హర్జిత్ కౌర్ గరపాటి (43) అనే మహిళను విజయ్ వాచర్, సోన్ వాచర్, హసన్ షాన్, అనూర్ వాచర్ అనే వ్యక్తులు వేధించినట్టు సమాచారం. తన పాస్‌పోర్ట్‌ను స్టూడియోలో ఉంచిన హర్జిత్ కౌర్, దాన్ని విజయ్, సోన్ తీసుకున్నారని తెలిపారు. తిరిగి ఇవ్వాలని అడిగితే దుర్భాషలాడడంతో పాటు బెదిరింపులకు పాల్పడ్డారని బాధితురాలు తెలిపారు. ఆపై రూ.11,000 చెల్లించిన తర్వాతే పాస్‌పోర్ట్‌ను ఇచ్చినట్టు వెల్లడించారు. ఇకపై మరిన్ని డబ్బులు ఇవ్వాలని, లేదంటే తప్పుడు కేసులు పెడతామని బ్లాక్ మెయిల్ చేస్తున్నారని, ఆమెతో పాటు భర్తకు కూడా ఫోన్ చేసి హైరాస్మెంట్ చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే తమ ఫోన్ నంబర్లను గేమింగ్ వెబ్‌సైట్లలో పోస్ట్ చేస్తూ అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు.బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# అగ్ని ప్రమాద నిరోధక అవగాహన కార్యక్రమం నిర్వహించిన విఎంసి ఫైర్ ఆఫీసర్స్



విజయవాడ, ఆకాంక్ష : విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు అగ్ని ప్రమాదాలను నిరోధించడానికి %వీ.+%.రోడ్ లో ఉన్న ఆర్.ఎస్.బ్రదర్స్, మర్కంటైల్ భవనం, మాన్యవర్ షాపింగ్ మాల్ ను ఆకస్మిక తనిఖీ చేసారు వి యం సి సిబ్బంది.ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన నిరోధక చర్యలు, అగ్ని ప్రమాద నిరోధక పరికరాలను ఉపయోగించు విధానము, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఎలా ఆర్పాలి, ఎటువంటి పరికరాలను ఉపయోగించాలి, ఫైర్ స్ప్రింక్లర్స్, స్మోక్ డిటెక్టర్స్, ఎక్కడెక్కడ అమర్చాలి, వాటి వలన స్మోక్ అలారం ఎలా వస్తుంది, అగ్ని ప్రమాదం జరగకుండా కాంప్లెక్స్ చుట్టూ ఫైర్ సేఫ్టీ మెజర్స్ ఏమేం ఉండాలి వంటి విషయాలపై వారికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మల్యాద్రి, సిబ్బంది పాల్గొన్నారు.